# తరంగాలు

**రిపోర్టర్లు కావలెను**

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

**94949 23460**



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

మంగళవారం

26 నవంబర్2024

సంపుటి : 02

సంచిక : 154

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## రాజ్యాంగ ప్రవేశికపై సుప్రీం కీలక తీర్పు

ప్రవేశికలో లౌకిక, సామ్యవాద పదాలు తొలింపు పిటిషన్ కొట్టివేత

న్యూఢిల్లీ,
రాజ్యాంగ ప్రవేశిక అంశంపై సోమవారం సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ప్రవేశికలో లౌకిక, సామ్యవాద పదాలు తొలగించాలని దాఖలైన పిటిషన్లను తాజాగా కొట్టివేసింది. సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌తో కూడిన ధర్మాసనం ఈ తీర్పు

-మిగతా 3 లో



# ఢిల్లీకి ఎన్నిమార్లయినా వెళుతూనే ఉంటాం

- స్కిల్ యూనివర్సిటీ విరాళం వందకోట్లు వెనక్కి
- ఆదానీ డబ్బులు తీసుకోరాదని నిర్ణయం
- కేటీఆర్ జైలుకెళ్లడానికి తహతహలాడుతున్నారని ఎద్దేవా
- విమర్శల నేపథ్యంలో సీఎం రేవంత్ ప్రకటన

(తరంగాలు)హైదరాబాద్,
అదానీ గ్రూప్‌పై లంచాల విమర్శల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి ఇటీవల అదానీ గ్రూప్ ప్రకటించిన రూ.100 కోట్ల విరాళాన్ని స్వీకరించరాదని నిర్ణయించింది. ఈ విషయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. ఆ గ్రూప్‌పై విమర్శల దృష్ట్యా అదానీ ఫౌండేషన్ నుంచి విరాళాన్ని తీసుకోవడం లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆ అదానీ గ్రూపునకు లేఖ పంపినట్లు సీఎం వెల్లడించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త

-మిగతా 3 లో



## 12,400 కోట్ల ఒప్పందాల సంగతేంటి..?

- అదానీకి రాష్ట్రంలోని డిస్కంలను అప్పగించే ప్లాన్!
- ప్రైవేటీకరించేందుకు మీరు చేస్తున్న కుట్రల మాటేమిటి..?
- అదానీతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలి
- మాజీ మంత్రి , బిఆర్ఎస్ నేత హరీష్ రావు డిమాండ్

(తరంగాలు)హైదరాబాద్,
సీఎం తీసుకున్న ఈ నిర్ణయం పై మాజీ మంత్రి , బిఆర్ఎస్ నేత హరీష్ రావు స్పందించారు.స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన 100 కోట్లు నిధులు వెనక్కి తీసుకున్నారు సరే.. అదానీ అవినీతిపై రాహుల్ గాంధీ జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని నినదిస్తున్న సమయంలో

-మిగతా 3 లో


## ప్రైవేట్ రంగంలో ప్రాజెక్టులు, రోడ్లు

- నిర్మాన నిర్వహణ ఇక సులభతరం
- టోల్ వసూలుతో నిర్వహణా భారం
- ఎపిలో ప్రయోగాత్మక అమలుకు నిర్ణయం




అమరావతి,
తెలుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు పబ్లిక్,ప్రైవేటు పార్టనర్ షిప్ గురించి ఇటీవలి కాలంలో బాగా ఫోకస్ పెడుతున్నారు. శీఘ్రగతిన అభివృద్ధితో పాటు,ప్రజల భాగస్వామ్యం ఉండేలా చూస్తున్నారు. ఇప్పటి వరకూ ఈ మోడల్ కొన్ని విభాగాల్లో అమలు చేస్తున్నారు. జాతీయ రహదారుల తరహాలో రాష్ట్ర, జిల్లా

-మిగతా 2 లో




## ముగిసిన జేఈఈ దరఖాస్తు గడువు

- 3.8 లక్షల మందికి పైగా దరఖాస్తు
- జనవరి 22 నుంచి జేఈఈ మొదటి సెషన్ పరీక్షలు

(తరంగాలు)న్యూఢిల్లీ,
దేశవ్యాప్తంగా ఉన్న ఎన్ఐటీలు, ట్రిపుల్ఐటీల్లో బీటెక్, బీఆర్క్ కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) 2025 జనవరి సెషన్ దరఖాస్తు ప్రక్రియ ముగిసింది. గడువు సమయం ముగిసే నాటికి సుమారు 13.8 లక్షల మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. అక్టోబర్

-మిగతా 2 లో

# మనమంతా కలసికట్టుగా ముందుకు సాగాలి



- ప్రజల సమస్యలు ఎజెండా చర్చించాలి
- కొత్త ఏడాదిలోకి అడుగిడుగుతున్న తరుణం
- రాజ్యాంగం ఆవిర్భవించి నేటికి 75 ఏళ్లు
- సంవిధాన్ సదన్‌లో నేడు రాజ్యాంగ దినోత్సవం
- పార్లమెంట్ సమావేశాల నేపత్యంలో ప్రధాని మోడీ

(తరంగాలు)న్యూఢిల్లీ,
ప్రజలతో తిరస్కరణకు గురైన వారు పార్లమెంట్‌ను నియత్రించే పనిలో ఉన్నారని ప్రధాని మోడీ అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వారి సమస్యలపై చర్చకు అంతా సిద్ధంగా ఉండాలని, ప్రభుత్వం అందుకు సంసిద్ధంగా ఉందన్నారు. శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ వెలుపల మీడియా పాయింట్ వద్ద ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడారు. పార్లమెంట్‌లో ఫలవంతమైన చర్చలు

-మిగతా 2 లో



## బీజేపీ బాధ్యత వహించాలి

- -అధికారంతో హిందూ, ముస్లింల మధ్య గొడవ
- - యూపీ ప్రభుత్వ తీరు చాలా దురదృష్టకరం
- -సంభాల్ ఘర్షణపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

న్యూఢిల్లీ
యూపీలోని సంభాల్‌లో చోటు చేసుకున్న హింసాత్మక పరిస్థితులపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. అధికారాన్ని ఉపయోగించి హిందూ, ముస్లింల మధ్య బీజేపీ సృష్టిస్తున్న గొడవ దేశ, రాష్ట్ర ప్రయోజనాల కోసం

-మిగతా 2 లో



## సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గరపడ్డాయ్

- మహారాష్ట్రలో తగిన బుద్ధి చెప్పారు
- రాళ్లలో కొడతామంటే పోలీసులు ఏం చేస్తున్నారు
- బీఆర్ఎస్ మీదే కేసులా... కాంగ్రెస్ మీద కేసులుండవా.?
- మహబూబాబాద్ మహాధర్నాలో మాజీ మంత్రి కేటీఆర్ ధ్వజం

(తరంగాలు)హైదరాబాద్,
అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గర పడ్డాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గిరిజన, దళిత, పేద రైతులకు మద్దతుగా మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మహాధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మహారాష్ట్రకు పోయి కూడా ఆడబిడ్డలను మోసం చేసే ప్రయత్నం చేస్తే అక్కడి ఆడబిడ్డలు బుద్ధి చెప్పారని తెలిపారు. వీడు పచ్చి లంగా, తెలంగాణలో ఆడబిడ్డలను మోసం చేశాడని చైతన్యం ప్రదర్శించి తన్ని తన్ని తరిమేశారని పేర్కొన్నారు. నేను ఇక్కడ వస్తుంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతమని అంటున్నారని కేటీఆర్ తెలిపారు.

-మిగతా 2 లో

# విద్యార్థులపై కక్ష కట్టిన చంద్రబాబు



- విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోంది
- కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో తిరోగమనం
- విద్యారంగాన్ని దారుణంగా దెబ్బతీశారు
- 11 లక్షల మంది విద్యార్థులకు ఇబ్బంది
- 12,609 కోట్లు ఒక్క విద్యాదీవెనకే ఖర్చు చేశాం
- ఎన్నికల కోడ్ కారణంగా ఇవ్వలేకపోయాం
- డిసెంబర్ నాటికి 3500 కోట్ల బకాయిలు
- ప్రభుత్వంపై ట్విట్టర్ వేదికగా వైఎస్ జగన్ విమర్శలు

అమరావతి,
ఆంధ్రప్రదేశ్‌లో ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ ట్విట్టర్ వేదికగా విమర్శలు చేశారు. జగన్ ఏం పోస్టు చేశారంటే"కూటమి ప్రభుత్వం

-మిగతా 2 లో

# ఢిల్లీకి ఎన్నిమార్లయినా వెళుతూనే ఉంటాం

(మొదటి తరువాయి)

గౌతమి అదానీపై వివాదానికి, తెలంగాణ ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంబానీ, అదానీ, టాటా ఎవరికైనా తెలంగాణ రాష్ట్రంలో వ్యాపారం చేసుకునే హక్కు ఉందన్నారు. అయితే ఆదానీపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వందకోట్ల విరాళం తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు. సోమవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. అదానీ ఇచ్చిన రూ.100 కోట్లు.. ముఖ్యమంత్రి, మంత్రులకు ఇచ్చినట్లు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. స్కిల్ యూనివర్సిటీకి అదానీ ప్రకటించిన.. రూ.100 కోట్లు స్వీకరించకూడదని తమ ప్రభుత్వం నిర్ణయించిందని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. స్కిల్ యూనివర్సిటీకి రూ.100 కోట్లు బదిలీ చేయవద్దని.. అదానీ సంస్థకు తెలంగాణ ప్రభుత్వం తరఫున లేఖ సైతం రాసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత కొన్ని రోజులుగా అదానీ అంశంపై తీవ్ర దుమారం రేగుతోందని సీఎం రేవంత్ గుర్తు చేశారు. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం.. నిధులు సేకరించినట్లు ప్రచారం జరుగుతోందన్నారు. అయితే చట్టబద్ధంగా నిర్వహించే టెండర్లలో అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని ఆయన చెప్పారు. నిబంధనల మేరకే టెండర్లు పిలిచి ప్రాజెక్టులు ఇస్తున్నామని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు స్వీకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. అనవసర వివాదాల్లోకి రాష్ట్ర ప్రభుత్వాన్ని లాగ వద్దని ఈ సందర్భంగా ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జైలుకు వెళ్లాలని తహతహలాడుతున్నారన్నారు. జైలుకెళ్తే సీఎం అవ్వొచ్చని కేటీఆర్ భావిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కేసీఆర్ కుటుంబం నుంచి ఇప్పటికే కవిత జైలుకు వెళ్లారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జైలుకెళ్లినవాళ్లు సీఎం అయ్యేదుంటే.. ముందు కల్వకుంట్ల కవిత అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో సీఎం సీటు కోసం పోటీ ఎక్కువగా ఉందన్నారు. తన తాజా ఢిల్లీ టూర్ పర్యటనపై సైతం సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కుమార్తె వివాహం కోసమే ఈ ఢిల్లీ పర్యటన అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఢిల్లీ పర్యటనతో రాజకీయాలకు ఏమాత్రం సంబంధం లేదని ఆయన ప్రకటించారు. పార్లమెంట్ సమావేశాలపై మంగళవారం పార్టీ ఎంపీలతో చర్చిస్తామని ఆయన తెలిపారు. అందుబాటులో ఉన్న మంత్రులను కలిసి.. రాష్ట్ర సమస్యలను వారికి వివరిస్తామని చెప్పారు. అయితే తాను 28 సార్లు ఢిల్లీ వెళ్లానని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీలా పైరవీలు చేయడానికి.. బెయిల్ కోసం తాను ఢిల్లీ వెళ్లడం లేదని బీఆర్ఎస్ అగ్రనేతలను పరోక్షంగా విమర్శించారు. కానీ కేంద్రాన్ని కలిసి మనకు రావాల్సినవి రాబట్టుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం అవసరమైతే ఎన్నిసార్లు అయినా.. ఢిల్లీ వెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం.. అదానీకి ఎన్నో ప్రాజెక్టులు కట్టబెట్టిందని గుర్తు చేశారు. అదానీ సంస్థపై లంచాల విమర్శల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై విధంగా స్పందించారు. అదానీ విషయంలో కొన్ని రోజులుగా దేశ వ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయి. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం నిధులు స్వీకరించిందని కొందరు విమర్శలు చేస్తున్నారు. రాజ్యాంగ బద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు అనుమతిస్తాం. నిబంధనల మేరకే టెండర్లు పిలిచి ప్రాజెక్టులు ఇస్తున్నాం. దేశంలో ఏ సంస్థలకైనా చట్టబద్ధంగా వ్యాపారం చేసుకొనే హక్కు ఉంటుంది.

# 12,400 కోట్ల ఒప్పందాల సంగతేంటి..?

(మొదటి తరువాయి)

దావోస్‌లో మీరు అదానీతో చేసుకున్న 12,400 కోట్ల ఒప్పందాల సంగతేంటని ప్రశ్నించారు. అదానీకి రాష్ట్రంలోని డిస్కంలను అప్పగించి వాటిని ప్రైవేటీకరించేందుకు మీరు చేస్తున్న కుట్రల మాటేమిటి..? అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ అవినీతి పరుడు అన్న వ్యక్తికే గల్లీ కాంగ్రెస్ రెడ్ కార్పెట్ పరిచిందని , ఢిల్లీలో రాహుల్ వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ఆదానీతో రేవంత్ రెడ్డి దోస్తీ చేసి ఒప్పందాలు చేసుకున్నాడని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇప్పుడు అదానీతో అవినీతి బయటికిరాగానే మాట మార్చేశారని , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి ఇటీవల అదానీ ప్రకటించిన 100 కోట్ల విరాళాన్ని తిరస్కరిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు స్పందించారు. స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన 100 కోట్లు నిధులు వెనక్కి తీసుకున్నారు సరే.. అదానీ అవినీతిపై రాహుల్ గాంధీ జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని నినదిస్తున్న సమయంలో దావోస్‌లో మీరు అదానీతో చేసుకున్న 12,400 కోట్ల ఒప్పందాల సంగతేంటని ప్రశ్నించారు. అదానీకి రాష్ట్రంలోని డిస్కంలను అప్పగించి వాటిని ప్రైవేటీకరించేందుకు మీరు చేస్తున్న కుట్రల మాటేమిటి అని హరీశ్‌రావు ప్రశ్నించారు. 20 వేల మెగావాట్ల థర్మల్ ప్లాంట్ పెడుతామనే ప్రతిపాదనతో వస్తే, మర్యాదపూర్వకంగా కలిసి చాయ్ తాగించి పంపించేశామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలు పాటించిందని తెలిపారు. రాహుల్ గాంధీ అవినీతి పరుడు అన్న వ్యక్తికే గల్లీ కాంగ్రెస్ రెడ్ కార్పెట్ పరిచిందని విమర్శించారు. ఢిల్లీలో రాహుల్ వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ఆదానీతో రేవంత్ రెడ్డి దోస్తీ చేసి ఒప్పందాలు చేసుకున్నాడని హరీశ్‌రావు అన్నారు. ఇప్పుడు అదానీతో అవినీతి బయటికిరాగానే మాట మార్చేశారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# మనమంతా కలసికట్టుగా ముందుకు సాగాలి

(మొదటి తరువాయి)

జరగాలని అధికార, విపక్ష సభ్యులను మోదీ కోరారు. ప్రస్తుతం మనం 2024ను పూర్తి చేసుకోబోతున్నాం అని అన్నారు. పార్లమెంట్‌లో ఆరోగ్యకరమైన చర్చలు జరపాలని ఎంపీలందరికీ విజ్ఞప్తి చేశారు. విపక్షాలను టార్గెట్ చేస్తూ.. పార్లమెంట్‌లో చర్చకు అనుమతించడం లేదని ఆరోపించారు. ఇది 2024 సంవత్సరానికి చివరి కాలం' అని ప్రధాని అన్నారు. 2025 కోసం దేశం సిద్ధమవుతోంది. ఈ పార్లమెంట్ సమావేశాలు ఎన్నో అంశాలపరంగా ముఖ్యమైనవి. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి ఈ నవంబరు 26 నాటికి 75వ ఏడాదిలోకి అడుగు పెడుతున్నాం. దానికి గుర్తుగా రేపు సంవిధాన్ సదన్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకుందాం అని మోదీ మీడియాతో మాట్లాడారు. ప్రజల చేత తిరస్కరణకు గురైన కొందరు వ్యక్తులు.. కొందరి చేత గూండాయిజం చేయించి, పార్లమెంట్‌ను నియంత్రించేందుకు ప్రయత్నిస్తున్నారు. వారి చర్యలను దేశ ప్రజలంతా చూస్తున్నారు. సమయం వచ్చినప్పుడు వారు చూస్తూ ఊరుకోరు. అయితే ఇక్కడ బాధించే విషయం ఏంటంటే.. పార్టీలతో సంబంధం లేకుండా కొత్తగా పార్లమెంట్‌కు ఎన్నికైన వారు కొత్త ఆలోచనలతో వస్తుంటారు. కొందరి గందరగోళ చర్యల వల్ల కొత్త ఎంపీలకు సభలో మాట్లాడే అవకాశం రావడం లేదు. వారు ప్రజాస్వామ్య స్ఫూర్తిని గౌరవించరు. ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకోరు. వారికి ప్రజలపై ఎలాంటి బాధ్యత ఉండదు. అందుకే వారు ప్రజల అంచనాలను ఎన్నటికీ అందుకోలేరని మోదీ సభా కార్యకలాపాలు సాగనివ్వని వారి తీరును ఆక్షేపించారు. ప్రపంచం ఇప్పుడు మనల్ని ఎంతో ఆశావహ దృక్పథంతో చూస్తోంది. ఆ గౌరవం పెంపొందేలా సభలో మన ప్రవర్తన ఉండాలి. పార్లమెంట్ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం ఉంది. దానికి అనుగుణంగా మనం నడుచుకోవాలి. వివిధ అంశాలను సరైన రీతిలో సభలో ఎత్తిచూపడం ద్వారా మనం వారి ఆకాంక్షలను నెరవేర్చగలం. దానినుంచి రాబోయే తరాలు ప్రేరణ పొందుతాయి. ఈ సెషన్ ఫలవంతంగా ఉంటుందని ఆశిస్తున్నాను. ఈ సమావేశాలను ఉత్సాహంగా ముందుకుతీసుకెళ్లాలని ఎంపీలందరినీ కోరుతున్నానని మోదీ అన్నారు. దేశం 2025ని పూర్తి ఉత్సాహంతో, ఉత్సాహంతో స్వాగతించేందుకు సిద్ధమవుతోంది. ఈ పార్లమెంటు సమావేశాలు అనేక విధాలుగా ప్రత్యేకమైనవి. ఇప్పుడు అతిపెద్ద విషయం ఏమిటంటే, మన రాజ్యాంగం 75 సంవత్సరాల ప్రయాణం, 75వ సంవత్సరంలోకి ప్రవేశించడం ప్రజాస్వామ్యానికి మంచి అవకాశమని గుర్తు చేశారు. రాజ్యాంగం 75వ వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించడానికి రేపు అందరూ రాజ్యాంగ పరిషత్‌లో కలిసి రావాలని ప్రధాని కోరారు. మహారాష్ట్ర, యూపీలో బంపర్ విజయం సాధించిన తర్వాత ప్రధాని మోదీ తొలిసారి పార్లమెంట్ సమావేశాలను ఉద్దేశించి ప్రసంగించారు. శీతాకాల సమావేశాలు కావడంతో వాతావరణం చల్లగా ఉంటుందని ప్రధాని మోదీ అభిప్రాయం వ్యక్తం చేశారు. విపక్షాలపై విరుచుకుపడిన ప్రధాని మోదీ, కొద్దిమంది వ్యక్తులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారని ప్రస్తావించారు. ఆ వ్యక్తులు తమ బాధ్యతలను అస్సలు పట్టించుకోవడం లేదన్నారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలు తిరస్కరించిన కొందరు వ్యక్తులు తమ గూండాయిజంతో పార్లమెంట్‌ను అదుపు చేసేందుకు ప్రయత్నించడం దురదృష్టకరమని ప్రధాని మోదీ అన్నారు. వారు పార్లమెంటులో చర్చకు అనుమతించరు. పార్లమెంటు కార్యకలాపాలను ఆపడమే వారి సొంత లక్ష్యమని ఎద్దేవా చేశారు ప్రధాని మోదీ.

# సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గరపడ్డాయ్

(మొదటి తరువాయి)

నేను డీజీపీ, ఎస్పీ గారిని అడుగుతున్నా.. రాళ్లతో కొడతామంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కేసులు మా మీద మాత్రమే పెడుతారా? కాంగ్రెస్ ఎమ్మెల్యేల మీద కేసులు ఉండవా? అని నిలదీశారు. మా గిరిజన రైతుల కోసం కదులుతూ మానుకోటలో ధర్నా చేస్తామంటే లగచర్లలో జరిగిన సంఘటనకు మానుకోటలో ధర్నా ఎందుకు అని డీజీపీ ప్రశ్నించారని తెలిపారు. కొడంగల్ రైతుల కోసం ఒక్క మానుకోటలోనే కాదు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఎక్కడెక్కడ దళితులు, బీసీలు, గిరిజనులు ఉన్నారో అక్కడ ధర్నా చేస్తామని స్పష్టం చేశారు. సన్నకారు, బక్క చిక్కిన రైతులతో పెట్టుకున్న ఈ రేవంత్ రెడ్డికి తప్పకుండా బుద్ధి చెప్పే సమయం వస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు. .రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకిలించే దాకా వదిలిపెట్టమని చెప్పారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతామంటే, పెట్రోల్ పోస్తామంటే భయపడమని కేటీఆర్ అన్నారు. మేము కేసీఆర్ తయారు చేసిన దళం.. భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మానుకోట రాళ్ల మహత్యం ఏందో తెలంగాణను అడ్డుకున్న వాళ్లందరికీ తెలుసని అన్నారు. మానుకోటలో 14 ఏళ్ల క్రితమే నిప్పు పుట్టి ఆ తర్వాత తెలంగాణ వచ్చిందని అన్నారు. ఇవాళ మీరు పర్మిషన్ ఇవ్వకుంటే హైకోర్టుకు వెళ్లి పర్మిషన్ తెచ్చుకున్నామని అన్నారు. ఈ మహా ధర్నాకు వెయ్యి మంది అనుకుంటే 25 వేల మంది వచ్చారని.. అంటే ప్రభుత్వం మీద ఎంత కోపం, వ్యతిరేకత ఉందో ఈ మానుకోట మహాధర్నా చూస్తే అర్థమవుతోందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో మానుకోట కీలకం ఇదే మానుకోట 14 ఏళ్ల కిందట ఇదే మానుకోట తెలంగాణ ఉద్యమంలో ఓ కీలకమైన మలుపునకు కారణమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మళ్లీ అదే మానుకోట ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ భూములు గుంజుకుంటా ఏం చేసుకుంటారో చేసుకోండి అంటున్న కొత్త నియంతకు బుద్ధిచెప్పేందుకు సిద్ధమైందని తెలిపారు. అసలు ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్లలో ఏం జరిగిందో ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. లగచర్లలో ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారని కేటీఆర్ తెలిపారు. వారి భూములను తీసుకుంటామని చెబితే మా ఆడబిడ్డలు 9 నెలల పాటు ధర్నా చేసి నిరసన తెలిపారని అన్నారు. 9 నెలలుగా సొంత నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ ముఖ్యమంత్రికి సమయం లేదని విమర్శించారు. కానీ ఎక్కే విమానం దిగే విమానం అన్నట్లుగా 28 సార్లు ఢిల్లీకి పోయిండు.. కనీసం 28 పైసలు కూడా తేలేదని ఎద్దేవా చేశారు.

## రాజ్యాంగ ప్రవేశికపై సుప్రీం కీలక తీర్పు

(మొదటి తరువాయి)

వెలువరించింది. రాజ్యాంగ పీఠికలో సామ్యవాద, లౌకిక అనే పదాలను జోడిస్తూ 1976లో చేసిన 42వ సవరణను సవాలు చేస్తూ సుప్రీంకోర్టు లో పిటిషన్లు దాఖలయ్యాయి. ఆ పదాలను తొలగించాలని కోరుతూ భాజపా నేత సుబ్రహ్మణ్య స్వామి తదితరులు ఈ పిటిషన్లు వేశారు. ఆ సవరణపై పార్లమెంట్‌లో చర్చే జరగలేదని వారు వాదించారు. ఎమ్జర్గ÷న్సీ (1975-77) సమయంలో చేసిన ఈ సవరణల చట్టబద్ధతను వారు ప్రశ్నించారు. ఈ పిటిషన్లపై పలు వాదనలు విన్న సుప్రీంకోర్టు నవంబర్ 22న తీర్పు రిజర్వ్ చేసి, తాజాగా ఆ పిటిషన్లను కొట్టివేసింది. ఈ పదాలకు వివిధ వివరణలున్నాయని.. వేర్వేరుగా అన్వయించుకుంటున్నారని గత విచారణల్లో సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. 'సోషలిజం అంటే.. అందరికీ సమాన అవకాశాలు ఉండాలని. సమానత్వం అనే అంశాన్ని ఇది ప్రతిబింబిస్తుంది. మీరు దీనిని మరో రకంగా చూడకూడదు. అప్పుడు వేరే అర్థం కూడా వస్తుంది. ఇక సెక్యులర్ అనే పదం కూడా అంతే' అని పేర్కొంది.

## ముగిసిన జేఈఈ దరఖాస్తు గడువు

(మొదటి తరువాయి)

28న ప్రారంభమైన దరఖాస్తు ప్రక్రియలో మొదటి రెండు వారాల్లో కేవలం 5.10 లక్షల మందే దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఈసారి దరఖాస్తుల సంఖ్య తగ్గిపోవచ్చని అనుకున్నా, చివరికి అంచనాలను అధిగమిస్తూ 13.8 లక్షల మందికి పైగా దరఖాస్తులు అందాయి. నవంబర్ 22 నాటికి దరఖాస్తు ప్రక్రియ ముగిసింది. కానీ, గత ఏడాది తో పోల్చితే ఈసారి స్వల్పంగా దరఖాస్తులు తగ్గినట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు ఎన్టీఏ ఇంకా వెల్లడించలేదు. అయితే, జేఈఈ జనవరి సెషన్ పరీక్షలు 2025 జనవరి 22 నుంచి 31 వరకు జరగనున్నాయి. రెండవ సెషన్ ఏప్రిల్ 1 నుంచి 8 వరకు ఉంటుంది. అడ్మిట్ కార్డులు 2025 జనవరి 19 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ ఏడాది జేఈఈ పరీక్షలో కొన్ని మార్పులు చేసారు. 2020 కోవిడ్ సమయంలో జేఈఈ సెక్షన్ %దీ%లో ఉన్న ఐచ్ఛిక ప్రశ్నల విధానాన్ని తొలగించి, 10 ప్రశ్నలకు బదులుగా 5 ప్రశ్నలు మాత్రమే ఇవ్వడం ప్రారంభించారు.అలాగే, న్యూమరికల్ వాల్యూ ప్రశ్నలకు నెగెటివ్ మార్కింగ్ విధానం ప్రవేశ పెట్టారు.

## ప్రైవేట్ రంగంలో ప్రాజెక్టులు, రోడ్లు

(మొదటి తరువాయి)

స్థాయిలో రోడ్ల నిర్వహణను అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీకి అప్పగించాలని చంద్రబాబు యోచిస్తున్నారు. వారు టోల్ ఫీజు వసూలు చేసుకుంటారు. ఉభయ గోదావరి జిల్లాల్లోని రోడ్లపైన పైలట్ ప్రాజెక్టుగా టోల్‌గేట్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు అసెంబ్లీలో చెప్పారు. ఈ క్రమంలో చంద్రబాబునాయుడు ఏపీలో అభివృద్ధి పనులకు ఈ మోడల్ అనుసరించాలనుకుంటున్నారు. అంటే రోడ్లను ప్రైవేటు కంపెనీలతో వేయిస్తారు. ప్రజల నుంచి టోల్ వసూలు చేస్తారు. ఇప్పటి వరకూ జాతీయ రహదారుల్లో ఈ విధానం ఉంది. ఇప్పుడు రాష్ట్ర రహదారులకూ తీసుకు వస్తారు. అలాగే గోదావరి నీటిని బనకచర్ల వరకూ తీసుకెళ్లేందుకూ ప్రైవేటు పెట్టుబడులను ఆహ్వానిస్తున్నారు. ఇందుకు రూ. 70వేల కోట్లు ఖర్చవుతాయి. అంటే ఆ డబ్బులూ ప్రజలు కట్టాల్సిందే. మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి, జిల్లా కేంద్రం నుంచి రాష్ట్ర,జాతీయ రహదారులకు వెళ్లే మార్గాల్లో టోల్‌గేట్లు ఏర్పాట్లు చేయాలని భావిస్తున్నట్లు సిఎం తెలిపారు. వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నప్పుడు తానే పిపిపి పద్ధతిలో జాతీయ రహదారుల అభివృద్ధి ప్రతిపాదన చేశానని అప్పట్లో తనను అందరూ వ్యతిరేకించారని, కానీఇప్పుడు దేశ వ్యాప్తంగా నాలుగు, ఆరు, ఎనిమిది, 14 లైన్ల జాతీయ రహదారులు కూడా వచ్చాయన గుర్తు చేసుకున్నారు.

## బీజేపీ బాధ్యత వహించాలి

(మొదటి తరువాయి)

కాదని పేర్కొన్నారు. సంభాల్ ఘర్షణ, మరణాలకు దారి తీసిన వ్యవహారంలో బీజేపీ నేరుగా బాధ్యత వహించాలని వివరించారు. ఈ విషయంలో భారత సర్వోన్నత న్యాయస్థానం వెంటనే జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు. ఆదివారం సంభాల్‌లోని మొఘల్ కాలం నాటి షాహీ జామా మసీదులో రెండోసారి సర్వే నిర్వహించటానికి అధికార బృందం రాగా.. అక్కడి స్థానికులు పెద్ద ఎత్తున వ్యతిరేకత తెలపటంతో పోలీసులు వారిపై భాష్పవాయువును, రబ్బరు బుల్లెట్లను ప్రయోగించారు. ఈ ఘటనలో ముగ్గురు ముస్లిం వ్యక్తులు చనిపోగా, పలువురికి గాయాలైన విషయం విదితమే. దీంతో ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసింది. రాజకీయంగానూ ఈ ఘటన తీవ్ర దుమారాన్ని రేపింది. ఈ ఘటనపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా రాహుల్ స్పందించారు. బీజేపీ, యూపీ ప్రభుత్వ తీరును రాహుల్ తప్పుబట్టారు. "యూపీలోని సంభాల్‌లో ఇటీవల చోటు చేసుకున్న వివాదంలో రాష్ట్ర ప్రభుత్వ పక్షపాత, తొందరపాటు వైఖరి చాలా దురదృష్టకరం. హింసలో, కాల్పుల్లో తమ ప్రియమైన వ్యక్తులను కోల్పోయినవారికి నా ప్రగాఢ సానుభూతి" అని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## విద్యార్థులపై కక్షకట్టిన చంద్రబాబు

(మొదటి తరువాయి)

విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోంది. మూడు త్రైమాసికాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు చెల్లించకపోవడంతో చదువులు మానుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయి. వారిపై చంద్రబాబు కక్షకట్టినట్టు వ్యవహరిస్తున్నారు. ఒంగోలు జిల్లా జె.పంగులూరులో ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక, ఫీజులు కట్టలేక పనులకు వెళ్తున్న విద్యార్థి కథనం ఆవేదన కలిగించింది." అని దానికి సంబంధించిన పేపర్ క్లిప్పింగ్ కూడా పోస్టు చేశారు. చంద్రబాబు రాగానే అన్ని రంగాల్లోనూ తిరోగమనమే కనిపిస్తోందని విమర్శించారు జగన్. ముఖ్యంగా విద్యారంగాన్ని దారుణంగా దెబ్బతీశారన్నారు. అమ్మ ఒడిని, ఇంగ్లీష్ మీడియంను, 3వ తరగతి నుంచి టోఫెల్, 3వ తరగతి నుంచే సబ్జెక్టు టీచర్లు, సీబీఎస్ఈ, సీబీఎస్ఈ నుంచి ఐబీ దాకా ప్రయాణం, 8వ తరగతి పిల్లలకు ట్యాబులు, బైజూస్ కంటెంట్, నాడు-నేడు ఇలా అన్నింటినీ రద్దుచేసిందన్నారు. 1-12వ తరగతి విద్యార్థులను, వారి తల్లులను కూడా దెబ్బతీశారని ధ్వజమెత్తారు. వసతిదీవెన, విద్యాదీవెన నిలిపేసి, డిగ్రీ, ఇంజినీరింగ్, డాక్టర్ చదువుతున్నవారినీ ఇబ్బందిపెడుతున్నారని మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ హయాంలో ప్రతి త్రైమాసికం పూర్తికాగానే తల్లుల ఖాతాలో జమచేసే వాళ్లమని అన్నారు. ఇలా గత విద్యాసంవత్సరం డిసెంబర్ త్రైమాసికం వరకూ రూ. 12,609 కోట్లు ఒక్క విద్యాదీవెనకే ఖర్చు చేశామని తెలిపారు.

# పత్తి రైతులకు కనీస మద్దతు ధర అమలు చేయాలి

**-తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్**



**(తరంగాలు):** పత్తి రైతులకు కనీస మద్దతు ధర అమలు చేయాలని,ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా క్వింటాలుకు రూ.475లు బోనస్ ఇవ్వాలని తెలంగాణ పత్తి రైతుల రాష్ట్ర సదస్సులో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ డిమాండ్ చేశారు.వరంగల్ జిల్లా కేంద్రంలోని ఏసి రెడ్డి నగర్ లోని కుసుమ రఘునాథ్ భవన్ లో తెలంగాణ పత్తి రైతుల సంఘం ఆధ్వర్యంలో పత్తి రైతుల రాష్ట్ర సదస్సు పుచ్చకాయల కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. అనంతరం తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ మాట్లాడుతూ.. తెలంగాణలో పత్తిసాగు విస్తీర్ణం క్రమంగా తగ్గుతోంది. 2024-25లో 43.76లక్షల ఎకరాల్లో సాగుచేయగా, అంతకు ముందు సంవత్సరం 2023-24లో 44.52 లక్షల ఎకరాల్లో సాగైంది. ఇంతక్రింతం గరిష్టంగా 55 లక్షల ఎకరాల్లో పత్తి సాగైంది. అంటే, 2024-25లో రాష్ట్ర పత్తిసాగు గరిష్ట విస్తీర్ణంలో దాదాపు 11.24లక్షల ఎకరాల మేర విస్తీర్ణం పడిపోయింది. పత్తి సాగు ఖర్చు ఒకవైపు పెరుగుతుండగా రెండోవైపు ఆదాయం ఆస్థిరంగా తగ్గుతూవస్తోంది. జాతీయ ఉత్పత్తిలో తెలంగాణ పత్తి 16.43శాతంతో మూడోస్థానంలో ఉంది. మహారాష్ట్ర 26,68శాతం, గుజరాత్లో 23.53 శాతంతో మొదటి రెండు స్థానాలను ఆక్రమిస్తున్నాయి. పత్తి మద్దతు ధర 2024-25లో క్వింటాలుకు మధ్యస్థ పింజపొడుగు రకానికి రూ.7121 కాగా పొడుగు పింజ రకానికి రూ.7521లు నిర్ణయించబడింది. ఇది డబ్బురూపంలో పెట్టే అన్ని ఖర్చులకు కుటుంబ సభ్యుల శ్రమ విలువ కలిపిన ఉత్పత్తి ఖర్చుకు (ఎ2ంఎఫ్ఎల్) ఆధారంగా (అఖిల భారత సగటు ఉత్పత్తి ఖర్చు) 50శాతం కలిపి మద్దతు ధరను నిర్ణయించింది. కేంద్ర వ్యవసాయోత్పత్తుల ఖర్చులు, ధరల కమీషన్ పత్తి దిగుబడి తెలంగాణలో హెక్టారుకు 15.76 క్వింటాలుగా అంచనా వేయగా రాష్ట్ర ప్రభుత్వ అంచనా 13.06 క్వింటాల్లు మాత్రమే రాష్ట్ర పత్తి ఉత్పత్తి ఖర్చుల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం పత్తికి మద్దతు ధరను క్వింటాలుకు రూ.7121లు గా నిర్ణయించాలని సూచించింది. కానీ కేంద్రం నిర్ణయించింది. క్వింటాలుకు రూ.7521మాత్రమే. ఫలితంగా, రైతులు పూర్తి ఉత్పత్తి ఖర్చులను రాబట్టుకొలేకపోతున్నారు. కేంద్రం నిర్ణయిస్తున్న మద్దతు ధర రాష్ట్ర రైతులకు పత్తిసాగును నిరుత్సాహపరుస్తుంది. ఇది పత్తి రైతుల్లో తీవ్రంగా కొనసాగుతున్న దుస్థితికి కారణం. కేంద్రవ్యవసాయ ఉత్పత్తుల ఖర్చులు, ధరల కమీషన్ ప్రకారము 2024-25 పంటకాలంలో రాష్ట్ర పత్తి ఉత్పత్తి ఖర్చు రూ.5287కాగా జాతీయ స్థాయిలో ఇది రూ.4747 మాత్రమే. ఇదే సమగ్ర ఉత్పత్తి ఖర్చు సి2 ఆధారంగా పరిశీలిస్తే రాష్ట్ర ఉత్పత్తి ఖర్చు క్వింటాలుకు రూ.6917కాగా జాతీయ స్థాయిలో ఇది రూ.6230 మాత్రమే. అలాగే, స్థూల ఆదాయం ఎ2ంఎఫ్ఎల్ ఆధారంగా తెలంగాణలో హెక్టారుకు రూ.7416లు కాగా జాతీయ స్థాయిలో ఇది దాదాపు రూ.28000లు. ఇది తెలంగాణ రైతులు పత్తిసాగుకు పెట్టిన పెట్టుబడిలో నూటికి 9శాతం ఆదాయాన్ని పొందుతున్నారు. జాతీయ స్థాయిలో ఇది 39.4శాతం. ఈ గణాంకాలన్నీ తెలంగాణలో పత్తి రైతులు ఎంతో రిస్క్ పండిస్తున్నప్పటికీ, ఉత్పత్తి ఖర్చు గరిష్టంగా ఉంటూ చివరకు రైతుకు మిగిలేది నూటికి రూ.9 మాత్రమే. పత్తి రైతుల ఆదాయం నికరంగా పెరగకుండా పత్తి సాగు రాష్ట్రంలో సమర్ధనీయంగాలేదు. ప్రత్యామ్నయ వంటల సాగు పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పత్తిసాగు ఆర్థికాంశాలను లోతుగా పరిశీలించి పత్తిరైతుల ఆదాయాన్ని పెంచేమార్గాలను సూచించాలి. ఈ సదస్సులో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్,బొంతు రాంబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాదినేని రమేష్, రాష్ట్ర నాయకులు మర్తినేని పాపారావు, భూక్యా చందు నాయక్,చల్ల నరసింహారెడ్డి, కడియాల వీరాచారి, కొంగర నరసింహస్వామి, గొర్రె సంజీవ్ రెడ్డి, కోబల్ తదితరులు పాల్గొన్నారు.




## జాడి రాజేందర్ కుటుంబాన్ని పరామర్శించిన పెద్దపెల్లి ఎంపీ వంశీకృష్ణ





**చెన్నూర్, నవంబర్ 25. (తరంగాలు):** చెన్నూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాడి రాజేందర్ గారి నానమ్మ ఇటీవలే అనారోగ్యం తో మృతి చెందగా, ఆమె దశ దినకర్మకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గారు హాజరై, వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఉత్సాహంతో పార్టీ కోసం కృషి చేస్తున్న జాడి రాజేందర్ కు అతని కుటుంబానికి అండగా ఉంటానని వంశీకృష్ణ హామీ ఇచ్చారు. మరియు వారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు హిమంత్ రెడ్డి, పీసీసీ జనరల్ సెక్రటరీ రగునాథ్ రెడ్డి, కోటపల్లి మండల అధ్యక్షులు మహేష్ ప్రసాద్ తివారి, పాతర్ల నాగరాజు, అన్వర్, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ చంద్, రాజబాపు, శ్రీనివాస్, పోచం, శ్రవణ్, శ్రీశైలం, స్వామి, సంజయ్, శేఖర్, అంజన్న, రజిని కుమార్, సాయి, రామన్న, రాజయ్య, రమేష్, సంపత్, శ్రీధర్, మహేష్, మనోజ్, జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు టెస్కాబ్ చైర్మన్ మార్నేని పరామర్శ






**ఐనవోలు,25నవంబర్, (తరంగాలు) :** అనారోగ్యం కారణంగా మృతి చెందిన మృతుల కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవిందర్ రావు పరామర్శించారు. ఐనవోలు మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ కాటబోయిన వెంకటయ్య,అదే గ్రామానికి చెందిన గాదె ఎల్లయ్య అనారోగ్యంతో సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు.విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవిందర్ రావు మృతుల స్వగృహానికి చేరుకొని పార్థివ దేహాలను సందర్శించి భౌతిక కాయాలపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం బాధిత కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.ఆయన వెంట మాజీ సర్పంచ్ జన్ను కుమారస్వామి,ఐనవోలు దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ మునిగాల సమ్మయ్య,నాయకులు డబ్బా శ్రీనివాస్,బొల్లెపల్లి పరమేశ్వర్,కొత్తూరి మధుకర్, తదితరులు ఉన్నారు.

## అమరుల ఆశలను కొనసాగిద్దాం...

**-సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్య సమ్మయ్య, కోరబోయిన కుమారస్వామి**



**చెన్నారావుపేట,నవంబర్25(తరంగాలు):** అమరవీరుల ఆశాలను కొనసాగిద్దామని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్య సమ్మయ్య, కోరబోయిన కుమారస్వామి అన్నారు.వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం లోని పార్టీ సభ్యులైన నాయకులు వివిధ కారణాలతో అమరులైన నాయకులకు నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా బైక్ ర్యాలీ తీసి వారి సూపాల వద్ద నివాళులర్పించడం జరిగింది. ఇదే క్రమంలో ముగింపు సందర్భంగా ఉప్పరపల్లి గ్రామంలో అమరుడైన ఉడుగుల సాంబయ్య సూపం వద్ద చిత్రపటానికి నివాళులర్పించారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయడమే వారికి నిజమైన నివాళులు అని వారన్నారు.నర్సంపేట పట్టణ కేంద్రంలో జిల్లా మహాసభల సందర్భంగా ఈనెల 29న జరిగే బహిరంగ సభను అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అనుమకొండ శ్రీధర్, నెక్కొండ, చెన్నారావుపేట, పర్వతగిరి ఏరియాలో మండల కమిటీ సభ్యులు పరికి మధుకర్, మాదాసి యాకూబ్, ఏనుగుతల నరేష్, మొగిలి జనార్ధన్ రెడ్డి, మంతుర్తి ఐలయ్య, బుర్రి ఆంజనేయులు,అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**-ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాలతో ప్రారంభించిన ఏపిఎం సునీత**



**నల్లబెల్లి,నవంబర్ 25,(తరంగాలు):** ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపీఎం సునీత ప్రారంభించారు.సోమవారం నల్లబెల్లి మండలంలోని బోలోని పల్లె,రంగాపురం, ముచింపుల,నాగరాజుపల్లె,గుండ్లపహాడ్,గ్రామాలలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాలతో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపీఎం సునీత ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి,ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురుషోత్తం సురేష్,కిసాన్ సెల్ అధ్యక్షులు సంపత్ రెడ్డి,నాయకులు జిల్లా మునీందర్,వేముల సంపత్ రెడ్డి,మాలోత్ మోహన్,కృష్ణ,జంగిలి మోహన్, ఎర్రబెల్లి రఘుపతి రావు,ఉపేందర్ రెడ్డి,వెంగలదాస్ రమేష్,తేజావత్ సమయ్య నాయక్,మాజీ సర్పంచులు,ఆయా గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శ..



**తరంగాలు/ పరకాల**
పరకాల మండలం పోచారం గ్రామ బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ పెండ్లి బాపురెడ్డి తల్లి పెండ్లి శాంతమ్మ కొద్దిరోజుల క్రితం మృతిచెందడంతో సోమవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శాంతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన పడమటి గూడెం గ్రామ కాంగ్రెస్ నేతలు



**నర్సింహుల పేట, నవంబర్ 25,తరంగాలు**
పడమటి గూడెం గ్రామంలోని ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురి అయిన హెచ్చు పట్నం ఎల్లమ్మ మృతి చెందడంతో కుటుంబ సభ్యులను గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కుల ఉప్పలయ్య ఆధ్వర్యంలో ప్రమర్శించి కుటుంబానికి ధైర్యం చెప్పి ఓదార్చారు... గ్రామంలో పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అర క్వింట బియ్యం అందచేశారు.. గత పది సంవత్సరాల నుండి పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా పేద కుటుంబాలను ఆదుకోవడంలో పడమటి గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సాయం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దశ-దినకర్మ కు హాజరైన నాగుర్ల.



**తరంగాలు/ గీసుకొండ**
సోమవారం రోజున హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం గీసుగొండ గ్రామం ఆరెపల్లి గ్రామానికి చెందిన గీసుకొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్ తండ్రి కి. శే. శంకర్ రావు (60). ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా. సోమవారం రోజున వారి దశ-దినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జెండా రాజేష్, లాడే శ్రీనివాస్, బూర్గుమల్ల ప్రవీణ్, మొక్కిడే రంజిత్, యువరాజ్, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ డోజర్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్



తరంగాలు/ పరకాల

సోమవారం రోజు పరకాల మున్సిపాలిటీ పరిధిలో నూతన ట్రాక్టర్ డోజర్ ను ప్రారంభించిన పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుష్మ, మున్సిపల్ కౌన్సిలర్స్, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్స్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## స్పెషల్ క్లాసుల పేరుతో ఫీజుల దోపిడీ..

**-ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్**

తరంగాలు/ పరకాల



పరకాల పట్టణంలో ప్రైవేటు స్కూల్లలో స్పెషల్ క్లాస్ ల పేరుతో ఫీజుల దోపిడీ చేస్తున్నారు. వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మండల అధ్యక్షుడు ప్రశాంత్ డిమాండ్ చేశారు.పరకాల పట్టణంలో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలు పదవ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసులు బోధిస్తున్నామనే పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. ఇప్పటికే స్కూల్ ఫీజు పేరుతో వేల రూపాయలు వసూలు చేసిన ప్రైవేటు విద్యాసంస్థలు మళ్లీ దోచుకోవడం కోసం స్పెషల్ క్లాస్ ల పేరుతో అదనంగా వసూలు చేస్తున్నారని. గతంలో చెల్లించిన ఫీజుకే తరగతులు నిర్వహించాలని స్పెషల్ క్లాసులు పేరుతో తరగతులు నిర్వహిస్తూ నిబంధనలను అతిక్రమిస్తున్న ప్రైవేటు స్కూళ్లపై జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని లేకుంటే పెద్ద ఎత్తున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ప్రశాంత్ తెలియజేశారు.

## హన్మకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడికి మాతృ వియోగం

**-పరామర్శించిన టెస్కాబ్ చైర్మన్ మార్నేని**



హన్మకొండ,25నవంబర్,(తరంగాలు)

హన్మకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పింగిలి వెంకట్రాం నరసింహ రెడ్డికి మాతృ వియోగం జరిగింది. సోమవారంవెంకట్రాం నరసింహ రెడ్డి తల్లి సౌదామిని అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలిసిన వెంటనే టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు మృతురాలి స్వగృహానికి చేరుకొని భౌతిక కాయం పై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను వెంకట్రాం రెడ్డి ద్వారా అడిగి తెలుసుకున్నారు.

## తేజస్ టెంట్ హౌస్ ప్రారంభించిన మందకృష్ణ మాదిగ



తరంగాలు/ పరకాల

సోమవారం రోజున పరకాల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ఏకు శంకర్ మాదిగ ఆధ్వర్యంలో తేజస్ టెంట్ హౌస్ అండ్ డెకరేషన్స్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ విచ్చేసి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభోత్సవం జరిపారు. ఈ యొక్క కార్యక్రమానికి పరకాల ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ చైతన్యం కలిగిన గ్రామం ఇప్పగూడెం....





**-రాజకీయంగా కాదు.... అభివృద్ధిలో పోటీ పడుదాం....**

**-ఆశించిన స్థాయిలో గ్రామంలో అభివృద్ధి జరగలేదు....**

**-నాకు ఎలాంటి రాజకీయ స్వార్థం లేదు.... కేవలం అభివృద్ధి కోసమే మాట్లాడతాను....**

**-అమలు చేయని మాటలు చెప్పను.... చెప్పిన మాటలు కచ్చితంగా అమలు చేస్తాను.....**

**-మీ అందరి సహకారంతో ఇప్పగూడెం గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందాం.....**

**-ఇప్పగూడెం గ్రామ అభివృద్ధిపై ఏర్పాటు చేసిన గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం.....**

స్టేషన్ ఘనపూర్,నవంబర్25(తరంగాలు ):

రాజకీయ చైతన్యం కలిగిన గ్రామం ఇప్పగూడెం అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామ అభివృద్ధిపై అధికారులు, గ్రామ ప్రజలతో ఏర్పాటు చేసిన గ్రామ సభలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న ముఖ్యమైన సమస్యలను గ్రామస్తుల ద్వారా ఎమ్మెల్యే తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోనే మేజర్ గ్రామ పంచాయతీ అయిన ఇప్పగూడెం గ్రామం రాజకీయంగా అత్యంత చైతన్యం కలిగిన గ్రామమని అయినా ఆశించిన స్థాయిలో గ్రామంలో అభివృద్ధి జరగలేదని అన్నారు. రాజకీయంగా ఎన్ని ఉన్నా గ్రామ అభివృద్ధి విషయంలో అందరూ కలసి రావాలని, గ్రామ అభివృద్ధిలో రాజకీయాలు అవసరం లేదని సూచించారు. ఇప్పగూడెం గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి పార్టీలు, కులాలు అనే తేడా లేకుండా మీ అందరిసహకారం కావాలని కోరారు. నాకు ఎలాంటి రాజకీయస్వార్థం లేదని కేవలం అభివృద్ధి పనులు చేయడమే నా అభిమతం అని తెలిపారు. ఆచరణ సాధ్యం కానీ మాటలు నేను చెప్పనని, చెప్పిన మాటలు కచ్చితంగా అమలు చేసి తీరుతానని హామీ ఇచ్చారు.మీ ద్వారా చాలా సమస్యలు నా దృష్టికి వచ్చాయని, వాటిని విడతల వారీగా వీలైనంత తొందరలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందులో ముఖ్యంగా ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట కు వెళ్లే 4ఎల్ ఏ కాలువ ద్వారా ఇప్పగూడెం రైతులకు ఈ యాసంగి లోపే సాగు నీరు అందిస్తానని అన్నారు. నాగుల చెరువు నింపడానికి గండి రామారం నుండి కానీ, లేదా లిఫ్ట్ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఘనపూర్ నుండి పాలకుర్తి ప్రధాన రహదారిపై ఇప్పగూడెం గ్రామ పరిధిలో రోడ్ వైడెనింగ్ మరియు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయిస్తానని అన్నారు. గ్రామంలో ప్రదానంగా 6రోడ్లు గుర్తించానని, అందులో ప్రాధాన్యత క్రమంలో మొదటగా చేపట్టాల్సిన రోడ్డు, దాని వెడల్పు నిర్ణయించాల్సిన బాధ్యత గ్రామస్తులదే అని స్పష్టం చేశారు. రోడ్ల ఏర్పాటుకు గ్రామస్తుల అందరి సహకారం కావాలని అన్నారు. ఇప్పగూడెం గ్రామానికి ఈ ఏడాది 100 వచ్చే ఏడాది 100 ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని హామీ ఇచ్చారు. అసలైన అర్హులకు ఇల్లు అందే విధంగా గ్రామస్తులు అందరు కలిసి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఎస్సి కాలనీలో కమ్యూనిటీ హాల్ త్వరలోనే మంజూరు ఇస్తానని అన్నారు. స్మశాన వాటిక పెండింగ్ పనులను పూర్తి చేయడంతో పాటు రెండవ స్మశాన వాటిక ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. తానేదార్ పల్లి రోడ్డు మరియు ఇప్పగూడెం బైపాస్ రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అలాగే ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ కాంపౌండ్ వాల్ మరియు మహిళా కమ్యూనిటీ హాల్ కాంపౌండ్ వాల్, టాయిలెట్స్ ఏర్పాటుకు త్వరలోనే మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కోసం కడియం ఫౌండేషన్ ద్వారా 10కుట్టు మిషన్లు అందిస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు ఇచ్చిన హామీల అమలు పై మరో 3 నెలలో గ్రామ సభ ఏర్పాటు చేసి అభివృద్ధి నివేదిక మీ ముందు పెడతానని వెల్లడించారు. ఇప్పగూడెం గ్రామాన్ని పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలందరి సహకారంతో అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకొని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకుందామని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడివో, పీఆర్ డీఈ, ఏఈ, ఏసీపీ, సీఐ, వివిధ శాఖల అధికారులు, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మౌలిక అవసరాల కోసం చేసే పోరాటంలో అందరూ కలిసి రావాలి

**-మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు విద్యాపాక రవీందర్**



హన్మకొండ ప్రతినిధి ,25నవంబర్,(తరంగాలు):

ప్రజల కనీస అవసరాలు అయినా మౌలిక వసతుల కోసం చేసే ప్రతి పోరాటంలో ప్రజా సంఘాలు సామాజిక వాదులు అందరూ కలిసి ఉద్యమించాలని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్ అన్నారు. సోమవారం హనుమకొండ ఏకశిలా పార్కు వద్ద ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల మౌలిక అవసరాలైన విద్య,వైద్యం, ఉపాధి కల్పన,ప్రతి నిరుపేద కుటుంబానికి ఎకరం భూమి,200 గజాలలో ఇంటి నిర్మాణం కోసం ఏర్పాటుచేసిన ధర్నా కార్యక్రమానికి హాజరై మాదిగల ఐక్య సంక్షేమ సంఘం తరపున రాష్ట్ర నాయకులు జన్ను రాములు మారపల్లి ఎల్లయ్య లతో కలిసి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నప్పటికీ నేటికీ కూడా ఇండ్లు,గుంట భూమి లేని అటువంటి అనేకమంది ఎస్సీ,ఎస్టీ, బీసీలలో, ఓసీలలో కూడా ఉన్నారని,వారందరికీ ఇంటి నిర్మాణం చేపట్టిన రోజే నిజమైన స్వాతంత్రం వచ్చినట్టు అని వారన్నారు. విద్య, వైద్యంలో ఏరోజైతే కార్పోరేట్ వ్యవస్థలో, రాజకీయ నాయకులు వ్యాపారాలు మొదలుపెట్టారో అప్పటినుండి ప్రజల యొక్క జీవన ప్రమాణాలు చాలా ఇబ్బందులకు గురయ్యాయని, పాలకులే పీడించేవారుగా నేడు వ్యాపార రంగంలోకి వెళ్లిన తర్వాత పేదవారు అత్యంత పేదవారుగా, ఉన్నవారు ఇంకా ధనికులుగా మారుతున్నారు తప్ప పేదరికం నిర్మూలన అనేది జరగడం లేదు.ఇలాంటి తరుణంలో కనీస సౌకర్యాలు కల్పించే బాధ్యత ప్రభుత్వాలపైన ఉందన్నారు.ఈ ఐదు డిమాండ్ల పరిష్కారంలో ప్రజా సంఘాలు,దళిత సంఘాలు, అభ్యుదయవాదులందరూ కలిసి మౌలిక వసతులు ఏర్పాటులో ఉద్యమించాలని మిద్దెపాక రవీందర్ విజ్ఞప్తి చేశారు.వివిధ ప్రజా సంఘాలుగా న్యాయమైన డిమాండ్ల కోసం వారి వారి జెండాల వారి వారి సంఘాల ఆధ్వర్యంలో చేసే ప్రతి న్యాయమైన పోరాటంలో తాము కలిసి నడుస్తామని అందరిని కలుపుకొని పోవడం కోసమే మాదిగల ఐక్య సంక్షేమ సంఘం ఏర్పడిందని తెలిపారు.

# కుంగ్ ఫూ లో సెయింట్ ఆంటోనీ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

హన్మకొండ ప్రతినిధి నవంబర్ 25 (తరంగాలు)

తొమ్మిదవ నేషనల్ లెవెల్ ఓపెన్ టు ఆల్ మార్షల్ ఆర్ట్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు.కాజిపేట్ న్యూ పారడైజ్ ఫంక్షన్ హాల్ లో కరాటే గ్రాండ్ మాస్టర్ ధనరాజ్ ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించారు. పోటీల్లో ధర్మసాగర్ సెయింట్ అంతోని హైస్కూల్ విద్యార్థులు కుంగ్ ఫూ కరాటే లో ప్రతిభ కనబరిచారు.చదువుతో పాటు క్రీడలలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరచి అండర్ 14 స్పారింగ్ విభాగంలో ఆర్ సందీప్ ఈ కౌశిక్ గోల్డ్ మెడల్, జి. ఈశ్వర్, ఈ. అభినవ్ సిల్వర్ మెడల్, ఈ. సుమిత్ బ్రాంజ్ మెడల్ సాధించారు,సెయింట్ అంతోని హైస్కూల్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ దామెర మేరీ ఆధ్వర్యంలో విద్యార్థులు కుంగ్ ఫూ లో శిక్షణ పొందడం జరిగింది.బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను కోచ్ దామెర మేరి స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఎలిజబెత్ రాణి. అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ముందు ప్రాధాన్యత ఇవ్వాలి




**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**వరంగల్ ప్రతినిధి,నవంబర్ 25(తరంగాలు):** ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ముందు ప్రాధాన్యత ఇవ్వాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,తో పాటు అదనపు కలెక్టర్ ఇన్చార్జ్ విజయలక్ష్మి, వరంగల్ ,నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమరాణి, డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి లతో పాల్గొని ప్రజల సమస్యల పైన వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో మొత్తం దరఖాస్తులు 107 రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యల పై వచ్చిన దరఖాస్తులకు ముందు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ భూసంబంధిత సమస్యల పై 43, డిఆర్డిఓ 12, కలెక్టరేట్ సూపరింటెండెంట్ సెక్షన్ 9, డిఎం&ఎంహెచ్ఓ 6, జిల్లా విద్యాశాఖ 3, జిల్లా సంక్షేమ శాఖ 1, ఇరిగేషన్ శాఖ 5 ,జిల్లా వ్యవసాయ శాఖ 4, జెడ్పి సీఈఓ 2, జిడబ్ల్యుఎంసీ 6, రీజినల్ కోఆర్డినేటర్ ఆఫీస్ 2, ఉపాధి కల్పన శాఖ 3, సివిల్ సప్లై 2, లీడ్ బ్యాంకు మేనేజర్ 1, జిల్లా పంచాయతీ శాఖ 3 ,ఎస్సీ కార్పొరేషన్ 4 ,ఎండోమెంట్ 1, దరఖాస్తులు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారం వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడాలని జిల్లా అధికారులను ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమానికి సంబంధిత జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులు సామాజిక బాధ్యతను కలిగి ఉండాలి

**-యుఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ**
**-పోస్టర్ ఆవిష్కరించిన ఎస్ ఆర్ టి కళాశాల ప్రిన్సిపాల్**




**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 25 (తరంగాలు)** భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముల్కనూరులోని ఎస్ ఆర్ టి కళాశాలలో డిసెంబర్ 14,15 తేదీలలో విజయవాడ లో జరిగే జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ కళాశాల ప్రిన్సిపాల్ ఎదిలాపురం మొగిలి బ్రోచర్ ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక స్పృహను కలిగి ఉండాలని అదేవిధంగా ఉన్నతమైన చదువులు చదివి లక్ష్యం వైపు అడుగులు వేయాలని అన్నారు నేడు యువత చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా విద్యను అభ్యసించి ఈ సమాజానికి ఉపయోగపడి నేటి బాలలే రేపటి పౌరులు అనే విధంగా ఈ దేశం కోసం రాష్ట్రం కోసం విద్యార్థులు తమ వంతు పాత్ర పోషించాలని వారు విద్యార్థులకు కోరారు.విద్యార్థులు చైతన్యవంతులై ఎప్పుడు ప్రశ్నించే తత్వం కలిగి ఉండాలని అదేవిధంగా ఉన్నత లక్ష్యం వైపుగా అడుగులు వేయాలని అప్పుడే యువత ఒక సరైన మార్గంలో వెళ్లినట్టుగా ఉంటుందని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కార్యదర్శి మాలోత్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ నేడు విద్యావ్యవస్థ పూర్తిగా చిన్నా బిన్నమై కొట్టుమిట్టాడుతుందని పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకునే అవకాశం లేక వెనుకబడిపోతున్నారని చదువును కొనుక్కునే పరిస్థితి ఏర్పడిందని దీనంతటికీ కారణం పాలకులేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు విద్యారంగా అభివృద్ధి కావాలంటే అందరికీ సమాన విద్య అందే విధంగా కృషి చేయాలని, ప్రస్తుతం రాష్ట్రంలో విద్య రంగానికి అధిక బడ్జెట్ కేటాయించి అభివృద్ధి వైపు ముందుకు తీసుకువెళ్లాలని, విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వం విడుదల చేయాలని విద్యార్థులు ఉన్నత చదువులకు సహకరించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మహేష్ రాకేష్ శివ రమేష్ రాజు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నాటి ఉద్యమ స్మృతులను గుర్తు చేసింది

**-కేసీఆర్ సినిమాను వీక్షించిన మాజీ చీఫ్ విప్**



**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 25 (తరంగాలు)** జబర్దస్త్ నటుడు రాకింగ్ రాకేష్ నటించి,నిర్మించిన కేసీఆర్ చిత్రాన్ని మాజీ చీఫ్ విప్,బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆదివారం రోజున వీక్షించారు.మొదట సినిమా చిత్ర యూనిట్ హీరో రాకేష్,దర్శకుడు అంజి, నటీనటులు మాజీ చీఫ్ విప్ తో కలిసి భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వరంగల్ లోని రామ్ లక్ష్మణ్ థియేటర్లో చిత్ర యూనిట్ తో కలిసి సినిమా ఆసాంతం తిలకించారు.అనంతరం మాట్లాడుతూ....రాకింగ్ రాకేష్ నటించి నిర్మించిన కేసీఆర్ చిత్రం ఎంతో హృద్యంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా చిత్ర బృందం అందరినీ అభినందించారు. శాలువా పూల బొకేతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.నాటి ఉద్యమ స్మృతులను గుర్తు చేసిందని తెలిపారు.ఉద్యమ నాయకుడు,కేసీఆర్ ఉద్యమ సమయంలో నర్సంపేటకు పెళ్లికి వచ్చిన సంఘటనను ఉద్యమ నాయకులుగా నేను,పెద్ది సుదర్శన్ రెడ్డి మర్చిపోలేమన్నారు.చరణ్ అర్జున్ అందించిన సంగీతం నేపథ్యం సంగీతం అద్భుతంగా ఉందని,గోరేటి వెంకన్న ఇతరుల గాత్రం సినిమాకి ప్రాణం పోసిందని అన్నారు.కేసీఆర్ కు తెలంగాణకు పేగు బంధం ఉందని,ఈ చిత్రం అద్భుత విజయం సాధిస్తుందని ఆకాంక్షించారు.పార్టీ శ్రేణులతో కలిసి సినిమాను వీక్షించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు.ఈ సినిమా ప్రేక్షకుల ఆదరణ తప్పకుండా పొందుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కల్పలత సూపర్ బజార్ వైస్ చైర్మన్ మహమ్మద్ షఫీ,5 వ డివిజన్ అధ్యక్షులు చందర్,బీ ఆర్ ఎస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నూతన మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి భూమి పూజ

**హాజరైన మున్సిపల్ చైర్మన్ మల్లయ్య**



**ఆందోల్, 25నవంబర్,(తరంగాలు):** నూతన మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ మల్లయ్య భూమి పూజ చేశారు.సోమవారం అందోల్ లోని జోగిపేట మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో చైర్మన్ మల్లయ్య,కమిషనర్, 1వార్డ్ కౌన్సిలర్ డాకూర్ శివశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మల్లయ్య మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా 6 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేపించి నూతన కార్యాలయ భవనాన్ని సుందరంగా తీర్చిదిద్దే విధంగా సహకరించారని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇతర మున్సిపల్ కౌన్సిలర్లు,సర్దార్జిల జిల్లా అధ్యక్షులు దరియావ్ సింగ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డాకూరి నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీని నమ్ముకుని ఉన్న కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వాలి

**కందుకూరి రజినీకాంత్ కన్వీనర్ టీపీసీసీ లీగల్ సెల్**



**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 25 (తరంగాలు)** టిపిసిసి చీఫ్ మహేష్ గౌడ్ కి మొదటినుండి పార్టీని నమ్ముకుని పదుల సంవతరాలు గా ఉన్న కార్యకర్తలకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వాలని వినతిపత్రం అందజేత కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని గత 10 సంవత్సరాల నుంచి గత ప్రభుత్వం చేస్తున్న అక్రమ అరెస్టులను కూడా ఎదుర్కొని,అవమానాలను తట్టుకొని, నిలబడ్డ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో ప్రాముఖ్యత ఇచ్చి మొదటి స్థానం ఇవ్వాలని,గత ప్రభుత్వంలో పదవులు అనుభవించి,ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో పదవుల కోసం పాకులాడుతున్న వారిని గుర్తించాలని కోరుతూ,గతంలో కాంగ్రెస్ పార్టీలో కార్పొరేటర్లుగా,ఎంపీటీసీ, జడ్పిటిసి,సర్పంచులుగా ఎన్నికల్లో అప్పటి అధికార బి ఆర్ ఎస్ అగడాలని ఎదురించి పార్టీ గెలవదని తెలిసిన,ఆర్థికంగా నష్ట పోతామని తెలిసిన పార్టీ కోసం, పార్టీ జెండా కోసం,నమ్ముకున్న అనుచరులు,కార్యకర్తలని కాపాడుకుంటూ పోటీ చేసి ఓడిపోయినా అప్పటి మన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల్లో,కొంత మంది అప్పటి అధికార బీ ఆర్ ఎస్ పార్టీ కి అమ్ముడుపోకుండా నీతి, నిజాయతి,క్రమశిక్షణ కలిగిన అభ్యర్థులకి,సేవలు అందించిన వారిని గుర్తించి కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మలాంటి నిజమైన కార్యకర్తలకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని,కనీసం డివిజన్ ల లో పోటీ చేసిన అభ్యర్థులని పార్టీ, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ అభిమానిగా కోరుకుంటూ,టీపీసీసీ రథసారథి,కరుడు గట్టిన కాంగ్రెస్ వాది,గౌడ ముద్దు బిడ్డ మహేష్ కుమార్ గౌడ్ కు వినతి పత్రం అందజేసిన కందుకూరి రజినీకాంత్ కన్వీనర్ టీపీసీసీ లీగల్ సెల్

# తలసేమియా బాధితులకు అండగా నిల్చిన క్రెడాయి సంస్థ

**-రక్తదానం ప్రాణదానంతో సమానం...**
**-రక్తదాన శిభిరం ప్రారభించిన ఎమ్మెల్యే నాయిని..**



**హన్మకొండ ప్రతినిధి (తరంగాలు)** వరంగల్ యూత్ క్రెడాయి ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం ప్రారభించిన ఎమ్మెల్యే నాయిని...తలసేమియా బాధితులకు అండగా నిల్చిన క్రెడాయి సంస్థను,భవన నిర్మాణాలతో పాటు సామజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్రెడాయి సంస్థ సభ్యులను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అభినందించారు. ఆదివారం రోజున హనుమకొండలోని – ఆవరణలో వరంగల్ జిల్లా క్రెడాయి సంస్థ యూత్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలనీ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఆరోగ్యావంతమైన సగటు మానవులు ఏడాదిలో కనీసం నాలుగు సార్లు రక్తదానం చేయాలనీ కోరారు. భవన నిర్మాణ రంగంతో పాటు ఇటువంటి సామజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్రెడాయి సంస్థ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు ఇ.వి.శ్రీనివాస్ రావు,క్రెడాయి సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి,కోశాధికారి జగన్,రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ విజయ్ చందర్ రెడ్డి,జిల్లా ధ్యక్షులు తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు నాయిని అమరేందర్ రెడ్డి,అమర్ శాఖమూరి,ఎన్. రవీందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి జె.మనోహర్ సంయుక్త కార్యదర్శులు రజినీకాంత్,రాజేందర్ రెడ్డి, కోశాదిఖారి వెంకటమల్లారెడ్డి,బిళ్ళ రమణ రెడ్డి,యూత్ సభ్యులు హర్ష,రోహిత్,ఏక సాయి,ఉదయ్,సందీప్,శాంతాన్ తదితరులు పాల్గొన్నారు.

# హైగ్రీవాచారి 108 వ జయంతి సందర్బముగ ఘనంగా నివాళులు

**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 25 (తరంగాలు)**
హైగ్రీవాచారి మాజీ మంత్రి కాంగ్రెస్ దిగ్గజం గారి 108 వ జయంతి సందర్భముగ ఘనంగా నివాళులు అర్పించారు,మాజీ మంత్రి సేవలను కొనియాడుతూ యంయల్సి బస్వరాజ్ సారయ్య,ఏఐసిసి సభ్యులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న,సీనియర్ నాయకులు సిదిరాల సుధాకర్,మాజీ కార్పోరేటర్ రేపల్లె శ్రీనాద్?,మాజీ కార్పోరేటర్‌హన్మకొండ రాజేందర్, మాట్లాడుతూ వరంగల్ లో కాంగ్రెసు పార్టీ అభివృద్ధికి ఎనలేని క్రుషి చేసారని,స్వాతంత్ర్య సమరయోధులు అని దేశంకోసం, తెలంగాణ కోసం నైజాం లకు వ్యతిరేక పోరాటంలో అండర్‌గ్రౌండ్ లో ఉండి ప్రాణాలకు తెగించి పనిచేశారని,అనేక మందిని రాజకీయ నాయకులుగా తయారు చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రేపల్లె శ్రీరంగనాద్?,సునిల్,రమాదేవి, సునిత,పల్లవి,యాదగిరి,రఫీ తదితరులు పాల్గొన్నారు.

# పార్ట్ టైం లెక్చరర్ ల ఆర్థిక భరోసా కొరకు,టీజీ అప్ట రాష్ట్ర కార్యవర్గ సమావేశం



**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 25 (తరంగాలు)**
వరంగల్ లోని కాకతీయ యూనివర్సిటీ లో టిజి ఆప్ట రాష్ట్ర అధ్యక్షులు సోల్తి కిరణ్ గౌడ్ ఆద్వర్యంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర 13 యూనివర్సిటీల పార్ట్ టైం అధ్యాపకుల (టీజీఆప్ట)కార్యవర్గం సమావేశం నిర్వహించారు.కాకతీయ యూనివర్సిటీలోని జాఫర్ నిజాం హాల్ లో టీజీ అప్ట రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పార్ట్ టైం లెక్చరర్ లకు ఇస్తామన్న కన్సాలిడేటెడ్ పేమెంట్ లేదా మినిమం టైం స్కేల్ లేదా అడహాక్ తదితర అంశాలపై కార్యవర్గం చర్చించింది. రాష్ట్రంలో పనిచేస్తున్న 800 పార్ట్ టైం లెక్చరర్ ల ఆర్థిక భరోసా కొరకు,టిజిఆప్ట పనిచేస్తుందని రాష్ట్రంలో అందరూ పిటిఎల్ లకు న్యాయం చేయాలని జరిగే వరకు టిజిఆప్ట నిరంతర పోరాటం చేస్తుందని,ఈ పోరాటానికి ప్రతి పార్ట్ టైం లెక్చరర్ బాధ్యతగా తమ వంతుగా పాల్గొనాలని తెలిపారు.800 కుటుంబాలకు న్యాయం చేయడానికి కలిసొచ్చేవారిని కలుపుకొని పోతామని,ప్రతి యూనివేర్సిటీ తమ తమ ఉపకులపతి లకు,రిజిస్ట్రార్ లకు, ఓఎస్డి లకు వినతిపత్రం అందజేయాలని, అదేవిధంగా మంత్రులను,ఎమ్మెల్యే లను ఎంఎల్సి లను,ఉన్నత విద్య మండలిని,విద్యాశాఖ కమిషన్ చైర్మన్ వైస్ చైర్మన్ లను, ప్రభుత్వ సలహాదారులను కలిసి ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని లేదంటే మరో పది సంవస్తారాలు నష్టపోతామని, ప్రతి అంశం విశ్లేషణ చేసుకొని ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీలలో పనిచేస్తున్న పార్ట్ టైం లెక్చరర్ లకు వరంగల్ వేదికగా,అదేవిధంగా వెంటనే నిర్ణయం తీసుకోని తమను ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు.ఈ కార్యక్రమంలో టిజి ఆప్ట రాష్ట్ర అధ్యక్షులు సోల్తి కిరణ్ గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎర్రం నాగేంద్రం,ఉపాధ్యక్షులు డా. కుమార స్వామి,డా.కంచి రాజేష్ , డా మహేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ డా. శ్రీలక్ష్మి,డా.మంచాల లింగస్వామి,డా. శ్యామసుందర చారి,డా.విజయకుమార్ డా. లక్ష్మణ్, డా.కుమారస్వామి, డా.రవీందర్,మరియు తెలంగాణ లోని అన్ని యూనివర్సిటీల ప్రతినిధులు పాల్గొన్నారు

# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యత ప్రమాణాలతో భోజనాన్ని అందించాలి



**–హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ**



**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 25 (తరంగాలు)**
జిల్లాలోని వివిధ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలాలు,హాస్టల్స్, ప్రభుత్వ పాఠశాలలు,అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతా ప్రమాణాలు మేరకు మెనూ ప్రకారం తప్పనిసరిగా అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య జిల్లా అధికారులతో పాటు వివిధ రెసిడెన్షియల్ విద్యాసంస్థల అధికారులు, నిత్యవసరాలను సరఫరా చేసే సప్లయర్లను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని వెనుకబడిన తరగతులు, సాంఘిక సంక్షేమ,మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు,కళాశాలలు,ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం, అంగన్వాడి కేంద్రాలలో విద్యార్థులకు అందించే భోజనం అమలు తీరు,ఫుడ్ సేఫ్టీపై రెసిడెన్షియల్ విద్యాసంస్థల అధికారులతో పాటు ఆహార పదార్థాలను సరఫరా చేస్తున్న సరఫరాదారులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా విద్యాసంస్థలకు వెజ్,నాన్ వెజ్ ఆహార పదార్థాలు ఏ విధంగా, ఎలాంటి ఆహార పదార్థాల సరఫరా, విద్యార్థులకు అందిస్తున్న విధానం గురించి సంబంధిత రెసిడెన్షియల్ గురుకులాల అధికారులను,ఆహార పదార్థాలను సరఫరా చేస్తున్న సరఫరాదారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఆహార పదార్థాలు, కూరగాయలు నాణ్యత పరంగా బాగా లేనట్లయితే తిరిగి పంపించాలన్నారు. విద్యార్థులకు అందించే భోజనం విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన భోజనాన్ని అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఆహార పదార్థాలకు సంబంధించి గడువు తేదీని చూసుకుని హాస్టల్ అధికారులు తీసుకోవాలన్నారు .కూరగాయలు తాజాగా ఉండేటట్టు చూసుకోవాల న్నారు. విద్యార్థులకు అందించే భోజనం విషయంలో ఎలాంటి తేడాలు వచ్చినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయా విద్యాసంస్థలకు సరఫరా చేసే వెజ్,నాన్ వెజ్ నాణ్యత ప్రమాణాలతో ఉండాలన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించకున్నా, సరైన ఆహార,వస్తు పదార్థాలను అందించకున్నా సంబంధిత సరఫరాదారులకు ముందుగా నోటీసులను ఇవ్వాలని, వారి పనితీరు బాగా లేకుంటే చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.పాలు,గుడ్లు, పండ్లు ఎక్కడ కూడా సరఫరాలో ఇబ్బందులు లేకుండా విద్యార్థులకు అందే విధంగా చూడాలన్నారు. హాస్టళ్లకు విద్యాసంస్థలకు,ఆహార పదార్థాలు సరఫరా చేసే విషయంలో ప్రణాళికబద్ధంగా వ్యవహరించాల న్నారు. విద్యార్థులకు ఒకే రకమైన పదార్థాలను అందించకుండా మెనూ ప్రకారం ఆహారాన్ని అందించే విధంగా సరఫరాదారులు చూడాలని కలెక్టర్ అన్నారు.అనంతరం జిల్లాలోని వివిధ గురుకుల విద్యాసంస్థలు, హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలో విద్యార్థులకు అందిస్తున్న బోజనాన్ని జిల్లా అధికారులు పరిశీలించగా వాటిపై అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పరిశీలించిన అంశాలను, తీసుకోవాల్సిన చర్యలను హాస్టల్స్ ను, ఇతర విద్యా సంస్థలను తనిఖీ చేసిన జిల్లా అధికారులు సంబంధిత వివరాలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు,ఇతర విద్యాసంస్థలలో విద్యార్థులకు అందించే భోజనాన్ని నాణ్యత ప్రమాణాల ప్రకారంగా పరిశుభ్ర వాతావరణంలో ఏ విధంగా అందించవచ్చు అనే అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వంట చేసే ప్రదేశం, ఆహార పదార్థాల నిల్వ, వంట పాత్రలు పరిశుభ్రత, భోజనం అందించే విధానం, తాగునీరు, తదితర అంశాలను వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ విద్యార్థులకు అందించే భోజనం మెనూ వివరాలను వెల్లడించేలా బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని వివిధ గురుకులాలతోపాటు అంగన్వాడి, నాలుగు ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన భోజనం అందించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. భోజనం నాణ్యత ప్రమాణాలు, పరిశుభ్రత, తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించేలా సంబంధిత విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్, ప్రధానోపాధ్యాయులు, వంట వండే వారిని గైడ్ చేయాలని జిల్లా అధికారులకు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అనుప్రకరమందే విధంగా,ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు నిరంతరం తనిఖీ, పరిశీలన చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,డిఆర్ఓ వై.వి. గణేష్,ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ,డీఈవో వాసంతి,జెడ్పి సీఈవో విద్యాలత, డిఆర్డిఓ మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణరెడ్డి,డిపిఓ లక్ష్మీ రమాకాంత్,జిల్లా పౌర సరఫరాల అధికారి కొమరయ్య, పౌరసరఫరాల శాఖ మేనేజర్ మహేందర్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు,ఇతర శాఖల జిల్లా అధికారులతో పాటు జిల్లాలోని వివిధ విద్యాసంస్థల అధికారులు, తహసీల్దార్లు,ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు

# వైష్ణవి హైస్కూల్ ని మూసివేసి యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

**–ఎన్ ఎస్ యు ఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్**

**జనగామ,25నవంబర్,తరంగాలు న్యూస్:**
అనుమతులు లేని పాఠశాలల పేరుతో ఐడి కార్డ్స్ ఇస్తూ,సమాజంలో మోసాలకు పాల్పడుతున్న వైష్ణవి హై స్కూల్ ని మూసి వేసి మోసాలకు పాల్పడుతున్న పాఠశాల యాజమాన్యం,దానికి సహకరించిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని ఎన్ ఎస్ యు ఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ సంబంధిత అధికారులను కోరారు. సోమవారం జరిగిన ప్రజావాణిలో అభి గౌడ్ జిల్లా కలెక్టర్ కు వివరిస్తూ గత కొన్ని సంవత్సరాలుగా జనగామలోని ప్రజలు అనుమతులు లేని పాఠశాలలకు లక్షల రూపాయలు ఫీజులు చెల్లిస్తూ మోసపోతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జనగామలోని వైష్ణవి హై స్కూల్ ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే ఒక దగ్గర నుండి ఇంకొక దగ్గరకి మార్చడమే కాకుండా నిబంధనలకి విరుద్ధంగా వైష్ణవి పాఠశాల పేరు మీద అనుమతి తీసుకొని శ్రీ చైతన్య హై స్కూల్ ని నడుపుతూ ప్రజలని మోసం చేస్తున్నారని తెలిపారు.ఆ పాఠశాలకు బిల్డింగ్ షిఫ్టింగ్ పర్మిషన్ లేదు ఫైర్ సేఫ్టీ లేదు ఇక రాదు ఇవ్వము అని ఫైర్ డిపార్ట్మెంట్ అధికారాలు కూడా బద్దలు కొట్టినట్లు తేల్చి చెప్పారు.అయినా ఆగని శ్రీ చైతన్య పాఠశాల దొంగలు దొంగతనంగా ఫైర్ సర్టిఫికెట్ ని ఫోర్జరీ చేసి మళ్ళీ మోసం చేయడానికి ప్రయత్నించగా అది ఫోర్జరీ అని మేము నిరూపించగా వారిపై కేసు నమోదు చేశారు.కానీ ఇప్పటి వరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు.ఈ విషయంలో గత ప్రభుత్వ అండదండలతో అధికారులు శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యాలకు ఎన్ని తప్పులు ఉన్న వారికి మద్దతు తెలిపి మోసాలని ప్రోత్సాహించారని చెప్పారు.అప్పుడు కూడా ఎన్ ఎస్ యు ఐ చేసిన పోరాటం వలన వైష్ణవి పాఠశాల చేస్తున్న మోసాలని అందరికి వివరించి తప్పులని నిరూపించగా అధికారులు ఆ పాఠశాలని మూసి వేసారన్నారు.కానీ మళ్ళీ అదే అధికారాలు పాఠశాల యాజమాన్యం దగ్గర ఎటువంటి లాభాలు జరిగాయో తెలియదు కాని మేము 3 అంతస్తులు ఉన్న బిల్డింగ్ లో కేవలం గ్రౌండ్,ఫస్ట్ ఫ్లోర్ మాత్రమే వాడుతామని నమ్మబలికి అదే పాఠశాలకు అదే బిల్డింగ్ లో వైష్ణవి హై స్కూల్ పేరు మీద పర్మిషన్ తెచ్చుకున్నారు.కానీ ప్రస్తుతం మళ్ళీ



అందులో కూడా మిగిలిన అన్ని ఫ్లోర్స్ కూడా వాడుతూ అక్కడ కూడా అధికారులని మోసం చేశారని మండిపడ్డారు.దానికి సంబందించిన ఆధారాలు తమ దగ్గర ఉన్నాయని,అధికారులు కూడా ఇంతటి మోసాలకు పాల్పడ్డాక కూడా గుడ్డిగా నమ్మి అనుమతి వైష్ణవి హై స్కూల్ కి ఇచ్చారని అన్నారు.అప్పటికి అధికారులు ఇకపైన శ్రీ చైతన్య పాఠశాలకు ఇక్కడ ఎటువంటి అనుమతులు లేవు ఆ పేరు కానీ దానికి సంబంధించినవి కానీ వాడకూడదు అని చెప్పినా అధికారుల మాటలు కేవలం మాటల వరకే,వాళ్ళు చేసేదేమీ లేదు మేము ఏం చెబితే అది,ఎంత ఇస్తే అంత అన్న పొగరుతో ఇప్పుడు కూడా వైష్ణవి హై స్కూల్ లో విద్యార్థులని వారి తల్లిదండ్రులని మాత్రమే కాకుండా మొత్తం సమాజాన్ని మోసం చేస్తూ మళ్ళీ అదే విధంగా శ్రీ చైతన్య పేరు మీద ఐడి కార్డ్స్ కొట్టించి దొంగతనంగా పిల్లలు వేసుకోవాల్సిందే అని చెప్పారు.అది కూడా బయటకి రావొద్దని బెదిరింపులతో ఇదంతా ప్రస్తుతం ఉన్న ఎంఈఓ,పాత ఎంఈఓ లకు తెలిసే జరిగింది, జరుగుతుంది కాబట్టి కలెక్టర్ తక్షణమే స్పందించాలని కోరారు.కాగా మోసం చేస్తున్న వ్యక్తుల మీద చట్ట పరమైన చర్యలు తీసుకొని పాఠశాలని మూసి వేయాలని డిఈఓ రాముకి తెలిపారు.

# ప్రజలకు పోలీస్ శాఖను చేరువ చేయడం కోసమే గ్రీవెన్స్ డే

**–పోలీసుల సహకారం ప్రజలకు ఎల్లప్పుడూ ఉంటుంది**

**–అడిషనల్ ఎస్పీ రాములు నాయక్**



**నల్లగొండ ఆర్సీ ,25నవంబర్,(తరంగాలు) :**
ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే పోలీస్ వ్యవస్థ ఉందని,ప్రజలకు పోలీసులను చేరువ చేయడానికే గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ అన్నారు.సోమవారం నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయంలో పలు ఫిర్యాదులను పరిశీలించిన అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 25 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రీవెన్స్ డే లో పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.

# తొలి ఏడాది కాంగ్రెస్ ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి

-వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం



**వర్ధన్నపేట ప్రతినిధి,25నవంబర్,( తరంగాలు)**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో సాగుతున్న ప్రజాపాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికి సంక్షేమ ఫలాలు అందుతాయన్న నమ్మకాన్ని పేద,మధ్యతరగతి ప్రజల్లో భరోసా కల్పించిందన్నారు.ఏడాది ప్రజా పాలనలో రెండు లక్షల రైతుల రుణమాఫీ,200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్,మహిళలపై ఆర్థికంగా వంట గ్యాస్ సిలిండర్ ధర భారం అవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం 500 రూపాయలను అందిస్తుందని చెప్పారు.పేద మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ వైద్య చికిత్సను ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పది లక్షల రూపాయల ఇన్సూరెన్స్ ను,రైతులకు సన్న వడ్లకు 500 రూపాయలను బోనస్ గా అందజేస్తున్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ నియామకాలు చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందన్నారు రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ తొలి ఏడాదిలో ప్రజా ప్రభుత్వం పాలన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. డిసెంబర్ 9వ తేదీన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రారంభించడం ఉద్యమ ఆకాంక్షలను గౌరవించేందుకు రేవంత్ సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని ఉద్యమకారులు,మేధావులు స్వాగతిస్తున్నారు.డిసెంబర్ 1 వ తేదీ నుంచి 9 వ తేదీ వరకు రాష్ట్రమంతటా పండుగ వాతావరణం లో జరిగే ప్రజా పాలన విజయోత్సవ సంబరాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ పథకాలపై కళాకారుల ప్రదర్శన



**కేసముద్రం,నవంబర్ 25,(తరంగాలు)**

కేసముద్రం మండలం లోని తాళ్ల పూస పల్లి,గాంధీనగర్,కల్వల గ్రామాల్లో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన విజయోత్సవ లో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు మెరుగు రవీందర్ గౌడ్,కళాబృందం పాల్గొని పథకాలు మీద ఆట పాట మాట ద్వారా ప్రజలకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ,యుగేందర్, నరేష్, యకుశవాలి, కీర్తి,రోజా,రాజలక్ష్మి,ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల మేలు కోరే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్....

-రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్..





**పాలేరు ఆర్సీ 25 నవంబర్(తరంగాలు)**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల మేలు కోరే ఏకైక ప్రభుత్వామని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు.ముదిగొండ మండలం చిరుమర్రి గ్రామంలో సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ .రైతులకు సంబంధించి ఒక ప్రత్యేకమైన ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వెళ్తుతుందని అన్నారు.సన్న ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని,ఇచ్చిన మాట ప్రకారం రైతులకు సంబంధించిన అన్ని వాగ్దానాలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందని,ధాన్యం అమ్మిన తరువాత రెండు మూడు రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.. ఎలాంటి కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమ్మినేని రమేష్,సోసైటీ అధ్యక్షులు తూపాకుల యలగోండ స్వామి,సోసైటి డైరెక్టర్ వనం బాబు, మండల ఓబిసి సెల్ అధ్యక్షులు పల్లిపాటి క్రిష్ణ,పుల్లారెడ్డి,మీగడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

## ఆరోగ్యమే మహాభాగ్యం

-డాక్టర్ వి ఎం జయుడు




**నర్సంపేట ప్రతినిధి: నవంబర్25 :(తరంగాలు)**

ఆహార నియమాలు పాటిస్తూ, ప్రతిరోజు నడక,క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రముఖ వైద్యుడు వివిఎం జయుడు కోరారు.సోమవారం పట్టణంలో వరంగల్ రోడ్డు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, డాక్టర్ వి ఎం జేయుడు వివిఎన్ఆర్ నర్సింగ్ హోమ్ లో ఉచిత హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహించారు.ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు బీపీ,షుగర్, ఈసీజీ, స్కానింగ్ వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వి ఎం జయుడు మాట్లాడుతూ తప్పకుండా వ్యాయామం,యోగాసనాలు చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. వరంగల్ రోడ్డు వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగిశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా డిసెంబర్ 1 న యాంటి ఎయిడ్స్ డే దినోత్సవం సందర్భంగా మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ ను నిర్వహించబోతున్నామని, రక్తదానం మహాదానమని ఆపదలో ఉన్న వారిని ప్రాణాలను రక్షించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికృష్ణ,మోతె ఇంద్రసేనారెడ్డి, పెండెం భాస్కర్, శ్రీకాంత్, వీరారెడ్డి,వెంకన్న, సురేష్, శ్రీనివాస్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో ఆడవారి ఉచిత ప్రయాణం.. దివ్యాంగుల పాలిట శాపం

-చీరలు కట్టుకొని బస్సు ఎక్కి వినూత్న నిరసన తెలిపిన దివ్యాంగులు




**వర్ధన్నపేట ప్రతినిధి ,25నవంబర్ ,(తరంగాలు)**

ఆర్టీసీలో ఆడవారి ఉచిత ప్రయాణం అవిటితనంతో బాధపడే వికలాంగుల పాలిట శాపంగా మారిందని,వికలాంగులకు కేటాయించిన సీట్లలోను మహిళలే కూర్చొని ఆధిపత్యం చెలాయిస్తూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో చీరెలు కట్టుకొని బస్సు ఎక్కి ఆధార్ చూపించి దివ్యాంగులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ఆర్టీసీలో తమకున్న ఒక సీటుతోపాటు అదనంగా మరో రెండు సీట్లు కేటాయించి వికలాంగుల సీట్లలో కూర్చొని ఆధిపత్యం చేసే సకలంగులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఆర్టీసీలో ఆడవారి ఉచిత ప్రయాణం వల్ల తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే గుర్తించి తమకున్న ఒక సీటుతోపాటు అదనంగా మరో రెండు సీట్లు కేటాయించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం శుభ పరిణామమే అయినా అది వికలాంగుల పాలిట శాపంగా మారి వికలాంగులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని వాపోయారు.ఆర్టీసీ బస్సు అంటేనే వికలాంగులు భయపడేలా మహిళలు ప్రవర్తిస్తున్నారని అన్నారు.ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టి సారించి ఆర్టీసీలో వికలాంగులకు ఉన్న ప్రస్తుత సీటుతోపాటు అదనంగా మరో రెండు సీట్లు కేటాయించి,వెంటనే ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షరీఫ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు,రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి,వర్ధన్నపేట మండల అధ్యక్షులు జెట్టబోయిన శ్రీనివాస్, రాయపర్తి మండల అధ్యక్షులు ఇస్లావత్ బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మా భూమిని కబ్జా చేసి అక్రమంగా బాటనిర్మాణ చేస్తున్న వ్యక్తిపై చర్య తీసుకోవాలి






-బాధితురాలు తుమ్మ శైలజ



**తొర్రూర్ నవంబర్ 25తరంగాలు**

తొర్రూర్ మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన తుమ్మ శైలజ అనే వ్యక్తికి తన తల్లిదండ్రులు పసుపు కుంకుమల కింద 20 ఏళ్ల క్రితం కానాపురం గ్రామానికి వెళ్లే రహదారి పక్కన మూడు ఎకరాల భూమిని, తనకు ఇవ్వడం జరిగిందని, గత కొంతకాలంగా వ్యవసాయం చేసుకుంటూ జీవనోసాగిస్తున్నామని, తన మూడెకరాల భూమి చుట్టూ రాతి స్తంభాలు ఏర్పాటు చేసుకొని కంచ నిర్మాణం చేసుకున్నామని, ఆమె తెలిపారు, ఈనెల 17వ తారీఖున కొత్తగూడెం గ్రామానికి చెందిన దాసరి సోమిరెడ్డి అనే వ్యక్తి, తుమ్మ శైలజ భూమి నుండి అక్రమంగా కనీలను తొలగించి జెసిపి డోజర్ ట్రాక్టర్లను ఏర్పాటు చేసుకొని అక్రమంగా దౌర్జన్యంతో దారి వేయడం మూలంగా నేను వెళ్లి నా పొలం నుండి అక్రమంగా దారి ఎలా వేస్తున్నావని ఎదిరించగా తన వెంట పదిమందిని వెంబడి పెట్టుకొని వచ్చి మాపై దాడికి దిగి నన్ను నా భర్తను మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురి చేశాడని, ఈ విషయం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో తిరిగి ఈనెల 22న మళ్లీ ఫిర్యాదు చేశానని కానీ ఎలాంటి స్పందన లేకపోవడంతో, తిరిగి తన ఇంటి వద్దకు రావడం జరిగిందని, సోమవారం ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో సోమిరెడ్డి అనే వ్యక్తి మళ్లీ డోజర్లతో జెసిపి తో నా భూమినుండి మట్టి పోస్తూ రాళ్లు పోస్తూ అక్రమ దారిని నిర్మాణం చేస్తుండగా నేను 100కు డయల్ చేసి ఫిర్యాదు చేయగా పోలీసు వారు రాకముందే తప్పించుకొని పోయారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్న అధికారులు గాని ప్రజా ప్రతినిధులు గాని ఈ అంశంపై చర్య తీసుకోకపోవడంతో మీడియా ముందు కన్నీరు మున్నీరు అయ్యారు, సోమిరెడ్డి అనే వ్యక్తి ఏ రాత్రులు ఏ పగలో మాపై దాడి చేసి మమ్ములను చంపేస్తాడని, ఆందోళన వ్యక్తం చేశారు, కావున జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ స్పందించి ఈ అంశంపై న్యాయ విచారణ చేపట్టి నా భూమి నుండి అక్రమంగా దారి నిర్మాణం చేపడుతున్న దాసరి సోమిరెడ్డి పై అతని కుటుంబీకులపై చర్య తీసుకొని, నాకు నా కుటుంబానికి న్యాయం చేయాలని ఆమె కోరుతున్నారు.

# పిఏసిఎస్ చైర్మన్ రామచంద్రా రెడ్డికి సతీ వియోగం

### పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి,25నవంబర్,తరంగాలు న్యూస్:** పిఏసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రా రెడ్డికి సతీ వియోగం జరిగింది.రాయపర్తి మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రాయపర్తి అధ్యక్షులు కుందూరు రామచంద్రా రెడ్డి సతీమణి కుందూరు వెంకటలక్ష్మి సోమవారం హన్మకొండ లోని వారి స్వగృహంలో గుండె పోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హుటాహుటిన వారి నివాసానికి చేరుకొని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం ప్రకటించారు.పరామర్శించిన వారిలో మండల పార్టీ నాయకులు,స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# లింగ వివక్షత లేని సమాజాన్ని నిర్మించాలి

**-మహిళల హక్కులు కల్పించడానికి సమిష్టిగా కృషి చేయాలి**

**-సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు అనిశెట్టి రజిత**




**వర్ధన్నపేట ప్రతినిధి ,25నవంబర్,(తరంగాలు)** మహిళ హక్కులను కల్పించడానికి సమిష్టి కృషి అవసరమని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు,రచయిత్రి,సామజిక వేత్త అనిశెట్టి రజిత అన్నారు.సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన మహిళ లపై హింస వ్యతిరేక దినం వైట్ రిబ్బన్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ కుటుంబం నుండి ఆడ,మగ తేడా లేకుండా సమాన పరిస్థితి కల్పించాలని అన్నారు. మహిళలపై,ఆడ పిల్లల పైన జరుగుతున్న హింస, వేధింపులు,అత్యాచారాలు ప్రధాన సమస్య లని, మహిళల భద్రత మన అందరి భాద్యత అని అన్నారు.లింగ ఆధారిత హింస కుటుంబాలలో, సమాజంలో,పనిచేసే చోట ఎక్కువ కనిపిస్తుంది అని,ఎన్నో అవరోధాలు ఎదుర్కొని మహిళలు అత్యున్నత స్థాయిలను అందుకుంటున్నారని అన్నారు.మహిళల హక్కులు నిర్వీర్యం కాకుండా చూడాలని,ప్రాథమిక హక్కులు కూడా కోల్పోతున్నారని అన్నారు.మహిళల హక్కులు కల్పించడానికి సమాజంలోని వ్యక్తులు,వ్యవస్థలు సమిష్టి కృషి,సమనవ్యయం అవసరం అని అన్నారు.సర్వోదయ సంస్థ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ మాట్లాడుతూ మహిళ హక్కులను కల్పించడమే మహిళా సంక్షేమమం అని,మౌనాన్ని వీడి గళం ఎత్తి,ఏకమైనప్పుడే సమానత్వం సాధిస్తామని అన్నారు.సమాన హక్కులు,భాగస్వామ్యంతో స్త్రీ,పురుష సమానత్వం వస్తుందని అన్నారు.కార్యక్రమంలో డాక్టర్ రామలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మహిళలో స్ఫూర్తిని ఇచ్చే విధంగా,వారి హక్కులను కాపాడేందుకు,హింసను నిర్మూలించే విధంగా నవంబర్ 25 న జరుపుకుంటున్నామన్నారు. 1960లో మీరాబెల్ సిస్టర్స్ హత్య ఆధారంగా స్త్రీ హింస వ్యతిరేక దినం -వైట్ రిబ్బన్ డే గా జరుపుకుంటున్నామని అన్నారు.1999 డిసెంబర్ 17న ఐక్య రాజ్యసమితి మహిళా హింసా వ్యతిరేకత గురించి అవగాహన కల్పించాలని అధికారికంగా తీర్మానం చేయడం జరిగిందన్నారు. వర్ధన్నపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ డెబోరా మాట్లాడుతూ నవంబర్ 25నుండి డిసెంబర్ 10వరకు 16రోజులు మహిళా క్రియాశీలక చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని, ప్రత్యేకంగా మహిళ హక్కులు,సంక్షేమం కోసం పని చేయాలని హక్కులు కాపాడతామని,హింసని వ్యతిరేకిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ప్రాజెక్ట్ సూపర్వైజర్స్ లలిత,సువర్ణ,నీరజ,మాధవిలత,సర్వో దయ సిబ్బంది ఇందిర,ఫీల్డ్ ఆఫీసర్స్ రవీందర్,అక్తర్, వాణి,నరేష్,చేరాలు,తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కలెక్టరేట్ ముందు జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**-రైతు సంఘం మండల కార్యదర్శి బిక్కసాని గంగాధర్...**



**పాలేరు ఆర్సీ.25 నవంబర్ (తరంగాలు):** పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు,కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ నేడు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద తెలిపే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బిక్కసాని గంగాధర్ పులుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని పద్మారెడ్డి భవనంలో ఏర్పాటుచేసిన అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ. కేంద్రంలోని పాలకులు అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు, రైతులు, కార్మికులు, అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారు.దింతో తీవ్రంగా నష్టపోతున్నారు.అన్ని పంటలకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50 శాతం అదనంగా జోడించి అమలు చేయాలని, రుణమాఫీ చట్టం చేయాలని అనేక సంవత్సరాలుగా రైతులు పోరాడుతున్నారని గుర్తు చేశారు.లేబర్ 4 కోడ్స్ లను రద్దు చేయాలి, కాంట్రాక్టు విధానాన్ని నిషేధించాలి, రైతులందరికీ పూర్తిగా పంట రుణాలను మాఫీ చేయాలి, కనీస వేతనం నెలకు రూ .26 వేలు ,పెన్షన్, రూ.10 వేలు అందరికీ ఇవ్వాలి,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని ,రక్షణ, రైల్వే, ఆరోగ్యం, విద్య, విద్యుత్తును ప్రైవేటికరించవద్దని, వ్యవసాయ రంగానికి వాడే మీటర్ల స్మార్ట్ మీటర్లు పెట్టవద్దని, డిమాండ్ చేశారు.అలాగే మహిళల సాధికారతం పెంపొందించాలి, మహిళలు చిన్నపిల్లలు దళితులు గిరిజనులు మైనార్టీలపై జరుగుతున్న దాడులను, హత్యలను అత్యాచార్లను, అరికట్టాలి సత్వర న్యాయం అందించే న్యాయ వ్యవస్థ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు తోటకూరి రాజశేఖర్ (రాజు) అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, రైతు కూలి సంఘం కూసుమంచి సబ్ డివిజన్ కమిటీ సభ్యులు బుర్ర సైదులు,వ్యకాస సంఘం మండల కార్యదర్శి మూడు గన్యా నాయక్, మండల నాయకులు హలవత్ బాలాజీ మూడు వెంకట్రాములు, తదితరులు పాల్గొన్నారు

# దరఖాస్తుల ఆహ్వానం

**- ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్**



**నర్సంపేట ప్రతినిధి: 25 నవంబర్ ( తరంగాలు):** తెలంగాణ రాష్ట్ర పారా మెడికల్ బోర్డు హైదరాబాద్ ఉత్తర్వుల ప్రకారం వివిధ పారా మెడికల్ కోర్సులలో అడ్మిషన్ పొందడానికి ఈ నెల 29 న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఇంటర్వ్యూ ఉంటుందని,అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు , అప్లికేషన్ తో పట్టణ శివారు లోని ప్రభుత్వ మెడికల్ కాలేజ్ కు రావాలని ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్ కోరారు. డీఈసీజి, డయాలసిస్ లలో ఉన్న ఖాళీలకు అభ్యర్థులు దరఖాస్తు తో పాటు అన్ని సర్టిఫికెట్స్ యొక్క జిరాక్స్ కాపీస్ స్వీయ ధ్రువీకరణతో జతపర్చగలరని , అప్లికేషన్ లో తప్పుడు సమాచారం, సంబంధిత సర్టిఫికెట్లు సమర్పించని దరఖాస్తులను తిరస్కరించబడుతాయని, పూర్తి వివరాలకు tgpmb.telangana.gov.in లో చూడగలరని ఆయన కోరారు.

# దోపిడీని అరికట్టాలి

**-ధాన్యం కొనుగోలు చేయాలి**

**-వ్యవసాయ మార్కెట్ వద్ద ధర్నా చేసిన రైతులు**



**నర్సంపేట ప్రతినిధి: 25 నవంబర్ (తరంగాలు):** పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో ధాన్యం కొనుగోలు సెంటర్లో జరుగుతున్న అక్రమాలను అరికట్టి రైతుల నుండి వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతూ సోమవారం మార్కెట్ గేటు వద్ద రైతులు ధర్నా నిర్వహించారు.వ్యాపారస్తులు అనేక కుంటి సాకులు చెబుతూ బస్తా కు 3 కిలోల చొప్పున తరుగు తీస్తున్నారని పలువురు రైతులు వారితో వాగ్వాదానికి దిగారు. అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని వరి పంటను పండించి మార్కెట్ కు తీసుకువచ్చి నెల రోజులు అవుతుందని,అయితే వ్యాపారస్తులు కుంటి సాకులు చెబుతూ రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయనందునే ఈ రోజు స్థానిక వ్యవసాయ మార్కెట్ గేటు వద్ద ధర్నా నిర్వహించినట్లు రైతులు, సిపిఐ (ఎంఎల్ ) వరంగల్ జిల్లా నాయకులు కామ్రేడ్ మోడెం మల్లేశం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం సీజన్ ప్రారంభం నుండి అనేక ఇబ్బందులను ఎదుర్కొని పంటను పండించి,తిండి నిద్రాహారాలు మాని చలిలో అరుకాలం కష్టపడి ధాన్యం వద్ద రాత్రి వేళల్లో ఉన్నప్పటికీ నేటి వరకు ఒక్క రైతు వద్ద నుండి కూడా కొనుగోలు సెంటర్ సిబ్బంది, వ్యవసాయ అధికారులు ధాన్యం కొనుగోలు చేయడం లేదని, దీనికి తోడు ధాన్యంలో తాలు, డస్ట్ ఉందంటూ బస్తాకు మూడు కేజీలు అదనంగా కాంటపెట్టుటకు రైతులు ఒప్పుకుంటేనే మేము ధాన్యం కొనుగోలు చేస్తామని సెంటర్ నిర్వాహకులు చెప్పడం, అంటే ఎంతటి అక్రమాలు జరుగుతున్నాయో అర్థమవుతుందన్నారు.ఇంత బహిరంగంగా జరుగుతున్న ను ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎలాంటి ఆంక్షలు, కటింగ్స్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన స్థానిక తహసిల్దార్ రాజేష్ ను రైతులు,నాయకులు నిలదీయడం తో తహసిల్దార్ సంబంధిత సెంటర్ నిర్వాహకులను, వ్యవసాయ శాఖ అధికారులను పిలిచి మాట్లాడి వెంటనే రైతులకు టోకెన్లు ఇప్పించారు ఈ కార్యక్రమంలో రైతులు ఎడ్ల ప్రతాపరెడ్డి,వెంకన్న, రమేష్ ,పూలక్కా ,పద్మ, అరుణ, విజయ, రాజన్న, రవి ,రాములు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ ను కలిసిన ఎమ్మెల్యే దొంతి



**హైదరాబాద్,25నవంబర్,(తరంగాలు ):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కలిశారు.సోమవారం హైదరాబాదులోని పీసీసీ అధ్యక్షులు స్వగృహంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎమ్మెల్సీ,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ దొంతి మాధవరెడ్డిని ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు.అనంతరం వరంగల్ జిల్లాలోని తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, ప్రముఖ వ్యాపారవేత్త పడిదెల నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మోడీ ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలి

**-కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన**



**కేసముద్రం,నవంబర్ 25, (తరంగాలు)**

కేసముద్రం మండల కేంద్రంలోని తహశీల్దార్ ఆఫీస్ ముందు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టినారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు స్వస్తి పలకాలని, దేశ సంపదను, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటుపరం చేయకూడదని అన్నారు. రైతులకు నష్టం చేకూర్చే నల్ల చట్టాలను తక్షణమే విరమించుకోవాలని, కార్మిక హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, ఉపాధి హామీ కూలీలకు 200 ల రోజుల పని దినాలు కల్పించాలని, రోజువారి కూలీ రూ. 600/ల రూపాయలు ఇవ్వాలని, నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పించాలని, పెంచిన నిత్యవసరాల ధరలు తగ్గించాలని కేంద్ర, ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో ఏఐసిటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు మద్రిపెల్లి మొగిలి జాటోత్ బిచ్చనాయక్ సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న, రైతు సంఘం నాయకులు సోమారపు ఎల్లయ్య, ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల కట్టయ్య, ప్రగతిశీల రైతు సంఘం మండల అధ్యక్షులు, బొమ్మగాని ఎల్లయ్య, మరియు కందల రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి వైజ్ఞానిక ప్రదర్శనలు

**– డిఇఓ జ్ఞానేశ్వర్**


**నర్సంపేట ప్రతినిధి : 25 నవంబర్ ( తరంగాలు):**



మండలంలోని శివాని పబ్లిక్ స్కూల్ లో ఈ నెల 26 నుంచి 28 వరకు జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ ను నిర్వహించనున్నట్లు వరంగల్ డీఈవో జ్ఞానేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయి సైన్స్ఫెయిర్ ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని, ఇందు కోసం అన్నిఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ, సృజనాత్మకతను పెంపొందించేందుకు సైన్స్ఫెయిర్ దోహదపడుతుందని. ప్రస్తుత సొసైటీకి అవసరమైన ఎగ్జిబిట్లను సైంటిఫిక్ ఆలోచనతో రూపొందించాలని సూచించారు. సైన్స్ ఎగ్జిబిట్లనుప్రదర్శించబోయే విద్యార్థులు 26న సైన్స్ ఫెయిర్ ప్రాంగణంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. 500 వరకు ఎగ్జిబిట్లు ప్రదర్శించే అవకాశం ఉందని, వరంగల్ జిల్లాలోని 13 మండలాల నుంచి సుమారు 5వేల మంది విద్యార్థులు ప్రదర్శనను వీక్షించేందుకు వస్తారని తెలిపారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వరంగల్ డీఈవో జ్ఞానేశ్వర్ కోరారు.

## భద్రాఖాళీ దేవస్థానంలో సామూహిక కార్తీక మహోత్సవం





**వరంగల్,25నవంబర్,(తరంగాలు ):**

దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు కార్తీక మాసం సందర్భంగా ప్రతిరోజు సామూహిక దీపోత్సవ కార్యక్రమం, ఆకాశదీపం వెలిగించుట జరుగుతుంది. అందులో భాగంగా వరంగల్ మహానగరంలోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో సహాయ కమిషనర్ కార్యనిర్వాహణాధికారి శేషు భారతి ఆధ్వర్యంలో భక్తులచే సామూహిక దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు మట్టి ప్రమిదలు,వత్తులు,నూనె దేవస్థానం నుండి ఉచితంగా అందజేశారు. పాల్గొన్న మహిళా భక్తులందరికీ దేవస్థానం నుండి పసుపు, కుంకుమ,అక్షింతలు,గాజులు ఆలయ అర్చకులు సిబ్బంది,అందజేసారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# చలి కాలం...జర భద్రం

**-అప్రమత్తంగా ఉండకుంటే అనారోగ్యం తప్పదు**

**- పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ మోహన్ నాయక్ (శ్రీ వేంకటేశ్వర హాస్పిటల్,కేసముద్ర)**

**-రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ దాడి**

**-పెరుగుతున్న న్యుమోనియా,అస్తమా కేసులు**



**కేసముద్రం,నవంబర్ 25, (తరంగాలు)**

రోజురోజుకు చలి తీవ్రత పెరుగుతుండడంతో చల్లటి వాతావరణంతో జలుబు,దగ్గు గొంతునొప్పి,ఫ్లూ జ్వరం,ఆయాసం,స్వైన్ఫ్లూ కేసులు పెరుగుతున్నాయనీ,అస్తమా, సీవోపీడీ (క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్),అలర్జీ,న్యుమోనియా తదితర శ్వాసకోశ వ్యాధుల ముప్పు పొంచి ఉందనీ,శ్వాసకోశ వ్యాధులతో రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ త్వరగా దాడి చేస్తుందని పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ మోహన్ నాయక్ శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ కేసముద్రం హెచ్చరిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజలకు మరియు ముఖ్యంగా చిన్నపిల్లలకు, రోగ నిరోధక శక్తి తక్కువ గల వారికి పలు సూచనలు చేశారు.

### తేమ శాతం

వాతావరణ మార్పులతో చల్లటి గాలులకు శరీరం తెల్లగా పొడిబారినట్లు మారిపోతోంది. పెదవులు పగిలిపోయి, ముఖం కాంతి హీనంగా మారుతోంది. అరికాళ్ల పగుళ్ల ఏర్పడుతున్నాయి,శరీరంలో తేమ శాతం తగ్గడంతో చర్మ రక్షణ శక్తి తగ్గి దురదలు వస్తాయంటున్నారు. ముఖంపై పొడిబారిపోవడం వల్ల పగుళ్లు వస్తాయని వైద్యులు వివరించారు. చేతులపై పగుల మాదిరిగా తెల్లటి గీతలు వస్తాయంటున్నారు. ఈ తరహా సమస్యలు మధుమేహం రోగులకు వస్తే ఇబ్బందులుంటాయని,ఇన్ఫెక్షన్ పెరుగుతుందని పేర్కొంటున్నారు.

### దగ్గు, ఆయాసం

వాతావరణం చల్లగా ఉండడడంతో ప్రజలు 'సీవియర్ అలర్జీ బ్రాంకైటిస్' బారినపడుతున్నారు. వాతావరణం మార్పుతో వైరస్ శక్తివంతం కావడంతో ప్రజలపై దాడి చేస్తోంది. దీంతో దగ్గు,ఆయాసం,గాలి పీల్చుకోవడం వంటి సమస్యలతో బాధపడే వారి సంఖ్య బాగా పెరిగింది. ఐదారు రోజుల్లో తగ్గే జబ్బు,అలర్జీలు ప్రస్తుతం వారం నుంచి రెండు వారాలు ఉంటున్నాయని వైద్యులు తెలిపారు. న్యుమోనియా,అస్తమా వంటి జబ్బులు కూడా పెరిగాయంటున్నారు.

### అస్తమా ఉంటే అవస్థే

అస్తమా, న్యుమోనియా,సీవోపీడీ, గుండె వ్యాధులతో బాధపడే వారికి చలికాలం కష్టమేనని వైద్యులు అంటున్నారు. చల్లటి ప్రదేశంలో తిరిగినా,చల్లటి ఆహారం తీసుకున్నా,ఏసీ గదుల్లో ఉన్నా అస్తమా సమస్య పెరుగుతుంది. చలికాలంలో దగ్గు, వంటి సమస్యలు వస్తే అస్తమా,న్యుమోనియా రోగులకు మరింత అసౌకర్యంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అస్తమా, న్యుమోనియాతో బాధపడేవారు మందులు వాడకపోతే సమస్య తీవ్రంగా మారే అవకాశం ఉంటుంది.

### నీరు వేడిచేసి తాగాలి.

శ్వాసకోశ,ముక్కు గొంతు సమస్యలున్నవారు చలికాలంలో జాగ్రత్తగా ఉండాలి. నీరు వేడిచేసి వడపోసుకుని తాగాలి. వెచ్చని దుస్తులు ధరించాలి. శరీరం పూర్తిగా కవర్ అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. చల్లటి పానీయాలు,ఐస్క్రీమ్లు తీసుకోవద్దు. గొంతునొప్పి ఉన్న వారు ప్రతిరోజూ రెండుసార్లు వేడి చేసిన నీటిలో కొంచెం ఉప్పు వేసి వాటిని పుక్కిలించి ఉమ్మి వేయాలి. ఐదారుసార్లు చేయాలి. ఇలా ఉదయం సాయంత్రచేస్తే గొంతు నొప్పి తగ్గే అవకాశముంది. ఫ్రిజ్లో పెట్టిన నీరు తాగొద్దు. వేడి ఆహారం తీసుకోవాలి,ఈఎన్టీ సమస్యలున్న వారు వైద్యులను సంప్రదించి వారి సలహాలు పాటించాలి.

### గుండె జబ్బు బాధితులు జాగ్రత్తగా ఉండాలి

చలికాలంలో గుండె జబ్బులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. బ్లాక్స్, కొలెస్ట్రాల్ ఉన్న వారిలో రక్తనాళాల్లో పగుళ్లు ఏర్పడే అవకాశం ఉండడంతో గుండె వైఫల్యం చెందే ముప్పు ఉంటుంది. కొన్నిసార్లు ఇన్ఫెక్షన్ల వల్ల కూడా రక్తనాళాలు రప్చర్ అవుతుంటాయి. చలి ఎక్కువగా ఉంటే వాకింగ్ చేయొద్దు. అధిక బరువు,అస్తమా,గుండె జబ్బులున్న వారు వాకింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలి. చలికాలంలో స్మోకింగ్ చేయడం మానివేయాలి. స్మోకింగ్, విషపదార్థాల వల్ల ముప్పు ఏర్పడుతుంది. ఆల్కహాల్ తీసుకుంటే గుండె సమస్యలు వస్తాయి. గుండె,ఊపిరితిత్తులు,కిడ్నీ బాధితులు అప్రమత్తంగా ఉండాలి. మధుమేహ రోగులు చల్లటి ప్రదేశంలో పడుకోవద్దు. పొగమంచు బారిన పడకుండా ఉండడానికి మాస్కులు ధరించాలి. గోరు వెచ్చటి నీటితో స్నానం చేయాలి. చలిగాలి ఉన్న సమయంలో వృద్ధులు బయట తిరగవద్దని సందర్భంగా తెలియజేశారు.

# ఎన్ఐటి రూర్కెలా నుండి డాక్టరేట్ పట్టా పొందిన కార్తీక్ రెడ్డి





**నర్సంపేట ప్రతినిధి : నవంబర్ 25 ( తరంగాలు):**

పట్టణానికి చెందిన మర్కాల కార్తీక్ రెడ్డి పీహెచ్ డి డిగ్రీలో భాగంగా ఎన్ఐటి రూర్కెలా ఈఈఈ విభాగానికి చెందిన ప్రొఫెసర్ వెంకటరమణ నాయక్, ప్రొఫెసర్ అనూప్ కుమార్ పాండా పర్యవేక్షణలో సోలార్ ఎనర్జీని గ్రిడ్ కి అనుసంధానం చేస్తూ విద్యుత్ యొక్క నాణ్యతను పెంచే విధంగా మల్టీఫంక్షనల్ సిస్టంను డెవలప్ చేశారు. ఈ పరిశోధనకు గాను ఎన్ఐటి రూర్కెలా కార్తీక్ రెడ్డి కి పీహెచ్ డి డిగ్రీ ని ప్రధానం చేసింది. కార్తీక్ చేసిన పరిశోధనా ఫలితాలు వివిధ అంతర్జాతీయ జర్నల్స్ లో, సదస్సులలో ప్రచురించబడ్డాయి. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఐఈఈఈ సంస్థ గత సంవత్సరం సింగపూర్ లో నిర్వహించిన ఐఈకాన్ అంతర్జాతీయ సదస్సులో తన పరిశోధన ఫలితాన్ని ప్రదర్శించారు. వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొని ఈ సదస్సులో తన ఫలితమైన మల్టీ ఫంక్షనల్ సోలార్ సిస్టం అడాప్టివ్ ఫిల్టరింగ్ కంట్రోల్ స్కీమ్స్ ద్వారా నియంత్రించబడుతూ చాలా సులువుగా సోలార్ ఎనర్జీని గ్రిడ్ కి అనుసంధానం చేస్తూ విద్యుత్ నాణ్యతలో ఎదురయ్యే వివిధ సమస్యలను అదిరోహిస్తుందని, సోలార్ ఎనర్జీ అందుబాటులో లేని సమయంలో కూడా విద్యుత్ నాణ్యతను పెంచడం ఈ సిస్టం యొక్క ప్రత్యేకత అని తెలియజేశారు. చిన్నతనంలోనే తన తల్లి మరణించడంతో ప్రాథమిక విద్యను కొమ్మాలలోని ప్రభుత్వ పాఠశాలలో , ఉన్నత విద్యను, నర్సంపేటలోని తన మేనమామ, అమ్మమ్మ సహకారంతో జడ్పీహెచ్ఎస్ బాలుర హై స్కూల్లోఅభ్యసించారు. తన ముందున్న ధ్యేయం పోస్ట్ డాక్టరల్ ఫెలోగా అత్యున్నత పరిశోధన చేయాలని కోరుకుంటున్నట్లు,నర్సంపేట లోని బిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఈఈఈ విభాగంలో 10 సంవత్సరాలు అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేసి ప్రస్తుతం బెంగళూరులోని ప్రెసిడెన్సీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు. పీహెచ్డీ డిగ్రీ పొందిన సందర్భంగా బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, ప్రెసిడెన్సీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నిస్సార్ అహ్మద్ , అధ్యాపక బృందం కార్తీక్ రెడ్డిని ఈ సందర్భంగా అభినందించారు.

# రైతులు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి





**-మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవు**

**-ఎమ్మెల్యే డా.మురళీ నాయక్**

**కేసముద్రం,నవంబర్ 25, (తరంగాలు)**

కేసముద్రం మండలం పరిధిలోని తాళ్లపూసపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్యా మురళీ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ద్వేయం అని తెలిపారు. అన్నదాతలు పండించిన పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులను రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి బండారు వేంకన్న, నరేటి కొమురయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు దస్రు నాయక్,మండల పార్టీ నాయకులు,డైరెక్టర్లు,జిల్లా నాయకులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు,రైతులు,మాజీ ప్రజా ప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి




-జడ్పిహెచ్ఎస్,ఎంపీపీస్ పాఠశాలలను తనిఖీ చేసిన

-స్పెషల్ ఆఫీసర్ గోవింద రాజన్



**నల్లబెల్లి,నవంబర్25,తరంగాలు:** పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మండల స్పెషల్ ఆఫీసర్ గోవింద రాజన్ అన్నారు. సోమవారం నల్లబెల్లి మండలంలోని జడ్పిహెచ్ఎస్, ఎంపీపీస్ పాఠశాలలను మండల స్పెషల్ ఆఫీసర్, వరంగల్ సిపిఓ గోవింద రాజన్ మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు.ఇందులో భాగంగా మధ్యాహ్న భోజనం వండే వంట ఏజెన్సీలకు తగు జాగ్రత్తలు సూచనలు చేశారు.బియ్యం,రోజు వారిగా పిల్లల హాజరు ప్రకారం వంట ఏజెన్సీలకు ఇవ్వాలని, తాజా కూరగాయలను తెచ్చి వండాలని,కిచెన్ షెడ్ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని, పాత్రలను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని,కాలం చెల్లిన వస్తువులను ఉపయోగించవద్దని సూచించారు. 9,10 వ తరగతి విద్యార్థుల నుండి పాఠశాలలో మెనూ ప్రకారం వండుతున్నారా, వంటలు ఎలా ఉన్నాయి, రుచికరంగా వండుతున్నారా అని పలు రకాల విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రిజిస్టర్లు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ ఎస్ఓ వెంకట్రావు, ఏఎస్ఓ అనిల్, ఎమ్మార్సీ సిబ్బంది జి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# కేయూ పరిధిలోని విద్యార్థులకు ఇన్ స్టంట్ పరీక్షలు నిర్వహించాలి

-పి.డి.ఎస్.యు. ధర్నా,కేయూ రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డికి వినతిపత్రం



**వరంగల్,25నవంబర్,(తరంగాలు):** కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ఎల్.ఎల్.బి,ఎఎల్ఎం, డిగ్రీ, పీజీ,ఇతర వృత్తి విద్య కోర్సులలో అన్ని సబ్జెక్టులు పాసై,చివరి సెమిస్టర్ లో ఒక సబ్జెక్టు ఫెయిల్ అయిన విద్యార్థులందరికీ ఇన్ స్టంట్ పరీక్షలు నిర్వహించి విద్యార్థుల విలువైన విద్యా సంవత్సరం వృధా కాకుండా చూడాలని కోరుతూ సోమవారం కాకతీయ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ఎదుట పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి,కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రతినిధి బృందంగా అందజేశారు. గతంలో కాకతీయ యూనివర్సిటీ ఇయర్ వైస్ గా పరీక్షలు నిర్వహించినప్పుడు విద్యార్థుల విలువైన విద్యా సంవత్సరం వృధా కాకుండా ఫైనల్ ఇయర్ లో ఒక సబ్జెక్టు ఫెయిల్ అయిన విద్యార్థులకు ఇన్స్టంట్ పరీక్షలు నిర్వహించేది.కానీ ప్రస్తుతం సెమిస్టర్ పరీక్ష విధానాన్ని అనుసరిస్తుండటం వలన ఫైనల్ సెమిస్టర్ లో ఒక సబ్జెక్టు ఫెయిల్ అయిన విద్యార్థులు మళ్ళీ పరీక్ష రాసి పాస్ కావాలంటే ఒక సంవత్సర కాలం పాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. ఎల్.ఎల్.బి, ఎల్.ఎల్.ఎమ్, డిగ్రీ,పీజీ ఫైనల్ ఇయర్, ఫైనల్ సెమిస్టర్ లో ఒక సబ్జెక్టు ఫెయిల్ అయితే మళ్లీ సెమిస్టర్ పరీక్షలు వచ్చేంతవరకు సంవత్సర కాలం ఎదురు చూస్తూ,రాష్ట్రస్థాయి,జాతీయ స్థాయిలో నిర్వహించే వివిధ ఎంట్రన్స్ లను రాసుకునే అవకాశం విద్యార్థులకు లేకుండా పోతున్నదని తెలిపారు.కాబట్టి విశ్వవిద్యాలయాల అధికారులు విద్యార్థుల విలువైన సంవత్సరకాలం వృధా కాకుండా ఎల్.ఎల్.బి, ఎల్ఎల్.ఎమ్, డిగ్రీ,పీజీ ఇతర వృత్తి విద్య కోర్సులలో ఇన్స్టంట్ పరీక్షలు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు,రాష్ట్ర సహాయ కార్యదర్శి కాంపాటి పృథ్వి,రాష్ట్ర నాయకులు వెంకటేష్,కావ్య,కాకతీయ యూనివర్సిటీ నాయకులు అనూష,బాలకృష్ణ, పూజిత,హేమ, సంగీత, అఖిల, ఉమేష్,ఉదయ్, శ్రీకాంత్, రవీందర్, అపర్ణ, జ్యోతి, సంధ్య,తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు గిట్టుబాటు ధర చెల్లించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

-నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



**నర్సంపేట ప్రతినిధి,నవంబర్25(తరంగాలు ):** రైతులకు గిట్టుబాటు ధర చెల్లించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి అన్నారు.నెక్కొండ మండలం నాగారం గ్రామంలో ఐకెపి కి చెందిన ఝాన్సీ గ్రామైక్య సంఘ0 ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తాము ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర రావాల్సిన అవసరం ఉందని,అందుకే తెలంగాణ రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు క్వింటాకు 2320 రూపాయల గిట్టుబాటు ధరను చెల్లిస్తోందని,దానితో పాటు సన్న వడ్లకు ఒక క్వింటాకు 500 రూపాయల బోనస్ ను ఇస్తోందని అన్నారు. రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని స్థానిక ఐకెపి మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేయబడిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకోవాలని, అలాగే ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ ను పొందాలని కోరారు. తెలంగాణలో రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుందని,అందుకే రాష్ట్రం లోని రైతులందరికీ 2లక్షల లోపు ఉన్న ఋణాలను ప్రభుత్వం మాఫీ చేసిందని, రైతులందరూ అర్థం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధన ప్రకారం తేమ శాతం, తాలు, చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్,నెక్కొండ ఏపిఎం శ్రీనివాస్, సిసి వెంకట్,వివోఏ లు సమ్మెట శ్రీనివాస్, సమ్మెట కవిత, వివో అధ్యక్షురాళ్లు తెప్ప కోమల,దాసరి పద్మ, నాగారం గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్, మార్కెట్ డైరెక్టర్ లు జమ్ముల సోమయ్య ,బొమ్మెరబోయిన రమేష్,నెక్కొండ మాజీ ఎంపిటిసి ఈదునూరి ప్రభాకర్, సొసైటీ డైరెక్టర్ జంగిలి లక్ష్మీ రాములు, మాజీ వార్డ్ మెంబర్ నాంపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి రాయపురం లక్ష్మీ భాస్కర్,తూము బిక్షం, వెంకన్న, ఎల్లయ్య, తాళ్లపల్లి వెంకన్న, తాళ్లపల్లి సాంబయ్య, తాళ్ల పెల్లి సమ్మయ్య, లక్ష్మయ్య, సింగం శ్రీనివాస్ ,రామడుగు శీను, దాసరి లక్ష్మీనారాయణ, కేతిరెడ్డి సంపత్ రెడ్డి, బుర్ర నరసింహారెడ్డి, ఉంద్రాతి మల్లయ్య, తుప్పత్తి కట్టయ్య, బొల్ల యాకయ్య, మందుల యాకయ్య, కడారి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# బాలికల సంరక్షణతో పాటు సాధికారతకు కృషి చేయాలి

-సంస్కృతి సంప్రదాయాల పేరిట ఆడపిల్లలపై వివక్షత చూపకూడదు

-లోడి బహులార్ధ సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఇన్నారెడ్డి




**వరంగల్,25నవంబర్,తరంగాలు న్యూస్:** నేటి ఆధునిక యుగంలో బాలికల చదువుకు తల్లిదండ్రులు,సమాజం అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని,బాలికల బంగారు భవిష్యత్ కోసం సమిష్టిగా కృషి చేసి,బాలికా సంరక్షణతో పాటు సాధికారతకు కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని లోడి బహులార్ధ సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఇన్నారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం లోడి బహులార్ధ సాంఘిక సేవా సంస్థలో జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా సిఎబిఎ ప్రోగ్రాం గురించి, గత నాలుగు సంవత్సరాలుగా చేసిన కార్యక్రమాలను వివరించడంతోపాటు,జరగబోయే సంవత్సరాలలో కావలసిన కార్యక్రమాలు సహాయం,పాజిటివ్ పిల్లలకు అందవలసిన కార్యక్రమాల గురించి జిల్లా స్థాయి అధికారులతో చర్చించి,సలహాలు,సూచనలు తీసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లోడీ సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఇన్నారెడ్డి గసమక్షంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం కోఆర్డినేటర్ వీరబాబు,కార్యకర్తలు శిరీష,అనిత కిరణ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు డాక్టర్ రాజ్యలక్ష్మి, సిడబ్ల్యూసి చైర్మన్ వసుధ,సుధాకర్,ఫ్లలాడియం డైరెక్టర్ రవి,నెట్వర్క్ నుంచి రవీందర్,వివిధ స్థాయిల స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడికి నాగుర్ల పరామర్శ




**వరంగల్,25నవంబర్,(తరంగాలు):** కాంగ్రెస్ పార్టీ గీసుగొండ మండల అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్ ను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించారు.మండలంలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన గీసుకొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ తండ్రి శంకర్ రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం ఏర్పాటు చేసిన దశదినకర్మకు తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు హాజరై మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూర్చాలని,బాధిత కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జెండా రాజేష్,లడే శ్రీనివాస్,బూర్గుమల్ల ప్రవీణ్,మొక్కిడే రంజిత్,యువరాజ్,అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకుడి తండ్రి అంతిమయాత్రలో పాడె మోసిన డాక్టర్ పగడాల



**పరకాల,25నవంబర్,(తరంగాలు):** బీజేపీ నాయకుడి తండ్రి అంతిమయాత్రలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ పాల్గొని పాడె మోసారు.బీజేపీ పార్టీ పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్ తండ్రి గాజుల యాదయ్య అనారోగ్యంతో మరణించగా సోమవారం విషయం తెలుసుకున్న డాక్టర్ కాళీ ప్రసాద్ భౌతిక దేహాన్ని సందర్శించి భౌతిక కాయం పై పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపి,పాడే మోస్తూ అంతిమయాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



చెన్నారావుపేట,నవంబర్25(తరంగాలు): చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామంలో మండల యువ మోర్చ నాయకులు వంశీకృష్ణ - కావ్య నూతన దంపతుల వివాహా వేడుకలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల అధ్యక్షులు దుంకదువ్వ రంజిత్, యువ మోర్చ జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, పట్టణ ఎస్టీ మోర్చ అధ్యక్షులు బాణోత్ రాజేందర్, మండల సోషల్ మీడియ ఇన్చార్జి కీసరి సాంబరాజు, మండల సీనియర్ నాయకులు కంధాల చంద్రమౌళి, మరాఠీ ఉప్పలయ్య, కొండ్లె లక్మినర్సయ్య, మామిడాల రమేష్, మురారి విజయ్ కుమార్, మెరుగు యకయ్య, నారాయణ, నాగన్న యువ మోర్చ నాయకులు, పార్టీ నాయకులు యువకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి పై దేశ ద్రోహం కేసు నమోదు చేయాలి

### కాంగ్రెస్ యువజన నాయకులు ఓరుగంటి అనిల్ కుమార్





చెన్నారావుపేట,25నవంబర్,(తరంగాలు): మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పై దేశ ద్రోహం కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ యువజన నాయకులు ఓరుగంటి అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. నర్సంపేట వాసవి కళ్యాణ మండపంలో సోమవారం నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై,,ప్రభుత్వ అధికారుల పట్ల పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజలకు ద్వేషం,దిక్కార బావాన్ని కలిగించేలా ప్రజలు పోలీస్ స్టేషన్లను ముట్టడించాలని ధర్నాలు,రాస్తారోకోలు చేయాలని దానికి తానే బాధ్యత వహిస్తానని పోలీస్ అధికారులు అవినీతిపరులంటూ,అక్రమాలు చేస్తున్నారంటూ ఉన్నత స్థాయి అధికారుల నుండి క్రింది స్థాయి అధికారుల పట్ల హీనాతి హీనంగా ప్రభుత్వ అధికారులను కించపరుస్తూ మాట్లాడుతూ ప్రజలను హింసను ప్రేరేపించేలా,ప్రజా అశాంతికి దారి తీసేలాగా చర్యలు చేస్తున్నాడని అందుకు ఈ చర్యల ద్వారా నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పై దేశద్రోహం కేసు నమోదు చేయాలి అని చెన్నారావుపేట కాంగ్రెస్ మండల యువజన నాయకులు ఓరుగంటి అనిల్ కుమార్ నర్సంపేట పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేశారు.

## ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 విజేతగా ఎస్ ఆర్ హెచ్ నిలుస్తుంది

-ఎస్ ఆర్ హెచ్ ఆటగాళ్ల జాబితా అద్భుతం

-హర్షం వ్యక్తం చేస్తున్న ఎస్ ఆర్ హెచ్ అభిమానులు



పరకాల,25నవంబర్, (తరంగాలు ): ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు విజేతగా నిలుస్తుందని ఎస్ ఆర్ హెచ్ అభిమానులు దామ సాయి ముకేశ్,దామ శ్రీచరణ్,సిద్ధూ, గణేష్,ముస్తఫా,లవన్ లు ఆశాభావం వ్యక్తం చేశారు.సోమవారం పరకాల పట్టణంలో వారు మాట్లాడుతూ సౌదీ అరేబియాలోని జెడ్డాలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ మెగా వేలం సందర్భంగా సన్ రైజర్స్ హైదరాబాద్ కొనుగోలు చేసిన ఆటగాళ్ల జాబితా అద్భుతంగా ఉందని అన్నారు.పాట్ కమిన్స్ రూ. 18కోట్లు, అభిషేక్ శర్మ రూ.14కోట్లు,నితీష్ రెడ్డి రూ.6కోట్లు, హెన్రిచ్ క్లాసెన్ రూ.23 కోట్లు,ట్రావిస్ హెడ్ రూ.14కోట్లు,మహ్మద్ షమీ రూ.10 కోట్లు,హర్షల్ పటేల్ రూ. 8 కోట్లు,ఇషాన్ కిషన్ రూ. 11.25 కోట్లు, రాహుల్ చాహర్ రూ. రూ. 3.2 కోట్లు, ఆడమ్ జంపా రూ. 2.40 కోట్లు ఇలా జట్టులో అత్యంత ప్రతిభావంతులైన ఆటగాళ్ళను కొనుగోలు చేసి ఐపీఎల్ లో ఘన విజయం సాధించాలని ఉవ్విల్లూరుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎస్ ఆర్ హెచ్ సీఈఓ కావ్య మారన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ప్రశాస్త్యాన్ని రాష్ట్ర వ్యాప్తం చేయాలి



-భక్తులకు మెరుగైన సౌకర్యాలు,వసతులు కల్పించాలి

-ఆలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలి

-చిల్పూర్ ఆలయ ధర్మ కర్తల కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కడియం



స్టేషన్ ఘనపూర్,25నవంబర్,(తరంగాలు ): చిల్పూర్ మండల కేంద్రంలోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మ కర్తల కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కడియం శ్రీహరికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వచనలు అందజేశారు.అనంతరం ఆలయ ధర్మకర్తల కమిటీ చైర్మన్,సభ్యులతో ఆలయ ఈవో, ఎండోమెంట్ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు.రమణీయమైన ప్రకృతి ఒడిలో కొలువుదీరిన శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ప్రశాస్త్యాన్ని రాష్ట్ర వ్యాప్తం చేయాలని అన్నారు.నూతన కమిటీ దేవస్థాన అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని గొప్ప ఆలయంగా తీర్చిదిద్దాలని అన్నారు.ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. దేవాలయ అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ఆలయ ప్రతిష్టకు భంగం కలగకుండా పవిత్రతను కాపాడాలని,ఆలయ పరిసర ప్రాంతాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఎండోమెంట్ అధికారులు, పూజారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం




నర్సంపేట ప్రతినిధి, నవంబర్ 25(తరంగాలు): వరంగల్ జిల్లా,సంగెం మండల కేంద్రం మహిళ సమాఖ్య భవనంలో ఈరోజు శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, వ్యాపారులకు, రైతులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం సోమవారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి లీడ్ బ్యాంక్ ఎఫ్.ఎల్.సి కౌన్సిలర్ భాస్కర చారి మాట్లాడుతూ అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, పి. ఎం. ఇ. జి. పి, ఎన్. బి. ఎఫ్. సి, ఫిక్సిడ్ /టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ ఆఫ్ ఎఫ్డి /ఆర్డి ఆకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ డూ ట్రాన్సక్షన్స్, కే. వై. సి, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-వాల్లేట్స్, యూ. పి. ఐ/ యూ. ఎస్. ఎస్. డి,/ఎ. ఇ. పి. ఎస్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్,సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స, ఆర్. బి - ఐ. ఒ. ఎస్, 2021, పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా, ఎన్. ఇ. ఎఫ్. టి, ఆర్. టి. జి. ఎస్, ఐ. ఎం. పి. ఎస్, బి. బి. పి. ఎస్, ఎన్.ఇ. టి. సి ఫాస్ట్ టాగ్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం యూనియన్ బ్యాంక్ సంగెం బ్రాంచ్ ఆర్. డి. ఓ. గోవింద్, ఏ.పి.జి.వి.బి ఆర్. డి.ఓ. విష్ణు మాట్లాడుతూ సైబర్ మోసాల పట్ల ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుపెట్టుకోవాలని మరియు డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో, దాచుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.పి.ఎం. కిషన్ యూనియన్ బ్యాంక్ బి. సి. ప్రియాంక, డి. ఎం. సి. పావని, హర్షిత, సి. సి. లు ఎలియా, రాజయ్య,సంస్థ ఫీల్డ్ కో'ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కోర్డినేటర్.ముబీన్ ఖాన్, సి. ఎల్.ఎఫ్ రాజేష్, మౌనిక, దామోదర్. మహిళా సంఘ ప్రతినిధులు వి.ఓ.ఏ అధ్యక్షులు సాగరిక, రైతు క్లబ్ సభ్యులు రవికుమార్, మోహన్, ధర్మన్న సంస్థ ఫీల్డ్ అఫీసర్స్ సౌజన్య, కీర్తన, కళాకారులు సాంబరాజు, రాజేందర్, స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలు,యువకులు, వ్యాపారులు బ్యాంక్ ఖాతా దారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వాతంత్ర్యం కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన మహానేత హయగ్రీవాచారి



-ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఏఐసీసీ సభ్యులు బొద్దిరెడ్డి

-హయగ్రీవాచార్యులుకు ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నేతలు



హనుమకొండ,25నవంబర్,(తరంగాలు ): భారత స్వాతంత్ర్యం కోసం,తెలంగాణ సాధనలో భాగంగా నాటి నైజాంలకు వ్యతిరేకంగా ప్రాణాలను సైతం తెగించి పోరాడిన మహానేత హయగ్రీవాచారి అని ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఏఐసీసీ సభ్యులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లు కొనియాడారు.సోమవారం స్వాతంత్ర్య సమరయోధులు,మాజీ మంత్రి,కాంగ్రెస్ దిగ్గజం 108 వ జయంతి సందర్భంగా హనుమకొండలోని హయగ్రీవాచారి విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఏఐసిసి సభ్యులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, సీనియర్ నాయకులు సిదిరాల సుధాకర్,మాజీ కార్పొరేటర్ రేపల్లె శ్రీనాద్?,మాజీ కార్పొరేటర్ హన్మకొండ రాజేందర్ లు మాట్లాడుతూ వరంగల్ లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం హయగ్రీవాచారి ఎనలేని కృషి చేసారని గుర్తుచేశారు.అనేక మందిని రాజకీయ నాయకులుగా తయారు చేసిన గొప్ప నాయకులు అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రేపల్లె శ్రీరంగనాద్?,సునిల్, రమాదేవి,సునిత,పల్లవి,యాదగిరి,రఫీ,తదితరులు పాల్గొన్నారు.

# సహ చట్టం సూచిక బోర్డులు అన్ని కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలి






**-వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లెపు ప్రణీత్**
**-చెన్నారావుపేట మండల తహసిల్దార్,ఎంపీడీవో కు వినతి పత్రం అందజేత**

**చెన్నారావుపేట,25నవంబర్(తరంగాలు):** ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం 2005 సూచిక బోర్డులు అన్ని కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లెపు ప్రణీత్ డిమాండ్ చేశారు. సోమవారం చెన్నారావుపేట మండలంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 ప్రతి మండల ప్రభుత్వ కార్యాలయాలు,గ్రామ ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని,తహసిల్దార్, ఎంపీడీవో లకు వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లెపు ప్రణీత్ ఆధ్వర్యంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ సభ్యులు వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం-2005 వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లెపు ప్రణీత్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ బద్దమైన సమాచార హక్కు చట్టం-2005 సెక్షన్ 5(1)(2) ప్రకారం మండలంలోని,గ్రామ స్థాయిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల మందు సెక్షన్ 4 (4) ప్రకారం స్థానిక అధికార భాషలో సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని,కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార బోర్డుల యందు గల అసంపూర్తి సమాచారాన్ని పూర్తి స్థాయిలో నిర్వహించాలని,సమాచార హక్కు చట్టం-2005 సెక్షన్ 4(1) (8) ప్రకారం స్వచ్చందంగా వెల్లడించాల్సిన 17. అంశాల సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాని కోరారు. సమాచార హక్కు చట్టం -2005 సెక్షన్ 26 ప్రకారం గ్రామస్థాయి వరకు సమాచార హక్కు చట్టంపై ప్రజలకు శాఖ పరమైన అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట యూత్ అధ్యక్షులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల బాధితులకు మద్దతుగా బిఆర్ఎస్ మహాధర్నాలో పాల్గొన్న ఎంపీ రవిచంద్ర





**-బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రులు ఎర్రబెల్లి,సత్యవతి,రెడ్యానాయక్ లతో కలిసి మహాధర్నాకు హాజరు**

**మహబూబాబాద్,25నవంబర్,తరంగాలు న్యూస్:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు,మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకరరావు, సత్యవతి రాథోడ్, రెడ్యానాయక్, జగదీష్ రెడ్డి,అసెంబ్లీ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి,ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి




రవీందర్ రావు,మాజీ ఎంపీలు మాలోతు కవిత,బాల్క సుమన్ తదితరులతో కలిసి మహబూబాబాద్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న చౌరస్తాలో మహాధర్నాకు హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం లగచర్లలో ఫార్మా కంపెనీల ఏర్పాటు పేరుతో పేద దళిత,గిరిజన రైతుల భూముల్ని బలవంతంగా స్వాధీనం చేసుకుంటూ అమానుషంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ రైతులకు సంఘీభావంగా బీఆర్ఎస్ ఈ మహాధర్నా నిర్వహించింది. ఈ మహాధర్నాకు గిరిజనులు, రైతులు, మహిళలు, యువత,బీఆర్ఎస్ శ్రేణులు వేలాదిగా తరలివచ్చి ప్రభుత్వ దమననీతికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలివ్వడంతో మహబూబాబాద్ దద్దరిల్లింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి,పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి,ఐపీఎస్ మాజీ అధికారి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్,తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం ఫలించిన అరుణమ్మ పోరాటం

**-పరువు నిలుపుకోవడానికి ఇతర పార్టీల ద్వారా రేవంత్ ఆరాటం.**
**-బీజేపీ నాయకుడు బొక్క బాల్ రెడ్డి**

**రాజేంద్రనగర్ (తరంగాలు):** గత కొద్ది రోజులుగా లగచర్ల రైతుల పట్ల నిరంకుశ వైఖరి ప్రదర్శిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై పోరాటం చేసిన మహబూబ్ నగర్ ఎంపీ,బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణమ్మ ప్రభుత్వం మెడలు వంచి రైతులకి న్యాయం చేయడం సంతోషకరం అని బీజేపీ నాయకుడు బొక్క బాల్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి గారు తమ సొంత లాభం కోసం లగచర్ల లో రైతుల అభీష్టానికి వ్యతిరేకంగా ఫార్మా సిటీ పేరుతో భూసేకరణ చేప్పట్టి,అక్కడ తీవ్ర భయోత్పాతం సృష్టించి,రైతులని జైలు కి కూడా పంపిందని గుర్తు చేశారు ఇది తెలుసుకున్న పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ రైతులకి



అండగా నిలబడి, సొంత పార్లమెంట్ సెగ్మెంట్ లో ఉన్న ఊరిలోకి వెళ్తుంటే పక్క జిల్లా సరిహద్దులో కాన్వాయ్ ఆపి,ఎటువంటి నేరం చేయకపోయినా 151 పేరుతో ముందస్తు అరెస్ట్ చేసిన బెదిరిపోకుండా నిలబడి కొట్లాడారు అని కొనియాడారు. అలానే మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, బిజెపి అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి, అరుణమ్మ తో కలిసి పోరాడి,ఈ విషయం జాతీయ మానవహక్కుల సంఘం కి పిర్యాదు చేసి,విచారణ కూడా మొదలు పెట్టించారు అని అన్నారు బీజేపీ నాయకుల కృషి ఫలితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో చలనం వచ్చి,తాము అక్కడ భూసేకరణ ఫార్మా సిటీ కోసం కాదని,ఇండస్ట్రియల్ కారిడార్ కోసం అని ప్రకటించడం రైతుల పక్షాన పోరాడిన అరుణమ్మ,బీజేపీ నాయకుల తొలి విజయం అని అన్నారు అరుణమ్మ అంటే సూర్య కాంతి అని,ఆమె ముందు దివిటీలు వెలిగించాలని చూడడం మూర?త్వం అని తాను ఇంతకుముందు చెప్పిన విషయం గుర్తు చేశారు ముఖ్యమంత్రి దీని నుంచి ఎలా బయటపడాలో తెలియక, వామపక్ష నేతలతో ఏదో కథ నడిపించాలని చూసినా ఈ పోరాట విజయం, అరుణమ్మ బీజేపీ నాయకులది అని ప్రజలు ఇప్పటికే గ్రహించారు అన్నారు వారు ఇచ్చిన స్ఫూర్తితో తెలంగాణ లో బీజేపీ కార్యకర్తలంతా ప్రజా సమస్యలపై పోరాడాలి అని కోరారు. ప్రభుత్వం అరుణమ్మ కోరినట్టుగా రైతులపై కేసు లు బేషరుతుగా ఉపసంహరించాలి బొక్క బాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## లక్ష్మీకాంతమ్మకు నివాళులర్పించిన జర్నలిస్టులు



**నర్సంపేట ఆర్సి నవంబర్ 25 (తరంగాలు):** నర్సంపేట వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేదరబోయిన శ్రీనివాస్ తల్లి మేదరబోయిన లక్ష్మీకాంత గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రోజున సాయంత్రం స్వర్గస్తులయ్యారు. విషయం తెలిసిన తోటి జర్నలిస్టులు లక్ష్మీకాంత మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి తమ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగడ సానుభూతి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి ఆకారపు మోహన్, కోశాధికారి జెల్ల నరేష్, కమిటీ సభ్యులు నరేష్, సుమంత్, నాగరాజు, శ్రీకాంత్, ఏకాంబరం తదితరులు నివాళు లర్పించారు.

## తెలంగాణ సంస్కృతి సారధి చైర్ పర్సన్ గా నియమితులైన గద్దర్ వెన్నెల కు శుభాకాంక్షలు తెలిపిన

**-తూము వినయ్ కుమార్, తెల్ల హరికృష్ణ..**



**కూకట్ పల్లి (తరంగాలు):** తెలంగాణ సంస్కృతి సారధి చైర్ పర్సన్ గా నియమితులైన స్వర్గీయ గద్దర్ కుమార్తె గద్దర్ వెన్నెల ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్, వారితో పాటు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, సంతోష్, అవినాష్, శ్రీకాంత్ లు జూబ్లీహిల్స్ లోని తెలంగాణ సంస్కృతి భవన్ లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి, పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తూము వినయ్ కుమార్ మాట్లాడుతూ గద్దర్ అడుగుజాడల్లో నడుస్తూ, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు మరింత వన్నె తెచ్చే విధంగా కార్యక్రమాలను చేస్తూ, గద్దర్ ఆశయాలను ఆచరణలో పెట్టి ముందుకు వెళ్లడంలో తమ వంతు కృషి ఎల్లప్పుడూ మీకు అందిస్తామని తెలిపారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**-కార్పొరేటర్**



**హయత్ నగర్, (తరంగాలు):** హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సోమవారం నాడు అధికారులతో కలిసి డివిజన్ లో ఉన్న సూర్య నగర్ కాలనీలో జరుగుతున్న నూతన సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ సిసిరోడ్ నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని, అదేవిధంగా రాబోవు కాలంలో కాలనీవాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ సీసీ రోడ్ నిర్మాణం చేపట్టాలని ఆయన సూచించారు,ఈ కార్యక్రమంలో డీఈ దామోదర్,ఏఈ హేము నాయక్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాంజల్ అయ్యప్ప స్వామి దేవాలయంలో కార్తీక మాస పూజలు



**రంగారెడ్డి జిల్లా, నవంబర్ 25: (తరంగాలు):** యాంజల్ గ్రామంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం లో కార్తీక మాస సోమవారం సందర్భముగా ఓంకారేశ్వర స్వామికి ప్రత్యేక పంచామృతాలతోఅభిషేకం చేయించిన భక్తులు, ఓంకారేశ్వర స్వామికి శివుడి ముఖ కవచము మరియు నందీశ్వరునికి కండ్లు కూడా మూడున్నర కిలోల వెండితో తొడుగు చేయించి గుడికి ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో వెండి కవచము చేయించిన భక్తులు బండారి స్వరూప సత్యనారాయణ కుమారుడు బండారి చిరంజీవి ఆశ లు కలిసి గుడికి ఈ వెండి కవచము ను నందీశ్వరుని కళ్ళు కానుకగా అందించారు. తరువాత కుటుంబ సభ్యులంతా శ్రీ రమా సమేత వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి వ్రతము ఘనంగా నిర్వహించారు,అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు